


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


ఏపీ హస్తకళలపై క్యూఆర్ కోడ్




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 212 | శుక్రవారం 07- 08 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


# రాజకీయ ముసుగులో రౌడీయిజం

## జగన్ అండ్ కోని కంట్రోల్ చేయడం 2 నిముషాల పని



- డీఎస్సీపై కావాలనే నానా యాగీ చేస్తున్నారు
- పొగాకు రైతుల వద్దకు వెళ్లి హంగామా చేశారు
- రైతన్నల పొలాలను ధ్వంసం చేసి...వారిని క్షోభ పెట్టారు
- జగన్ అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలి
- కేబినేట్‌లో మంత్రులతో సీఎం చంద్రబాబు

జగన్ అండ్ కో చేస్తున్న అరాచకాలను కంట్రోల్ చేయడానికి తనకు రెండు నిమిషాలు చాలని సీఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. కానీ రాజకీయ ముసుగులో వారు నేరాలు చేస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీపై చేస్తున్న రాద్ధాంతాన్ని కూడా అందరూ గమనిస్తున్నారని తెలిపారు. అన్ని విషయాలు డీఎస్సీపై మనం ప్రజలకు వివరించామని అన్నారు. వైసీపీ నేతలు కోర్టులతో కూడా చీవాట్లు పడ్డారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అధ్యక్షతన

# కొత్త ఉద్యమానికి కాక్రోచ్ పార్టీ శ్రీకారం..

## దేశవ్యాప్తంగా 'క్యా బోల్తీ పబ్లిక్?'

- సెప్టెంబర్ నుంచి 'క్యా బోల్తీ పబ్లిక్?' ప్రచారం
- దేశవ్యాప్తంగా ప్రజలతో నేరుగా సంభాషణ
- విద్య వ్యాణిజ్యకరణపై సీజేపీ విమర్శలు
- ఫీజుల భారం తగ్గించాలని డిమాండ్
- నిరుద్యోగాన్ని ప్రధాన సమస్యగా ప్రస్తావన
- ఎన్నికలకు దూరంగా ఉంటామని స్పష్టీకరణ



# పార్లమెంట్‌లో స్కిట్: రాహుల్ గాంధీ సహా విపక్ష ఎంపీలపై కోర్టులో ఫిర్యాదు




- రాహుల్ గాంధీ సహా ఐదుగురు విపక్ష ఎంపీలపై బీహార్ కోర్టులో ఫిర్యాదు
- అయోధ్య రామాలయ విరాళాల దుర్వినియోగంపై స్కిట్ వేయడంపై అభ్యంతరం
- మత మనోభావాలను దెబ్బతీశారంటూ
- న్యాయవాది రాజీవ్ రంజన్ పిటిషన్

# పరామర్శల పేరుతో బలప్రదర్శన ఎందుకు?:




- పరామర్శల పేరుతో బలప్రదర్శన చేస్తున్నారని ఆరోపణ
- నిందితులను పరామర్శిస్తున్నారని విమర్శ
- జగన్ పర్యటనల వీడియోలు ప్రదర్శించిన అనిత
- అంబులెన్స్‌కు దారి ఇవ్వలేదని వైకాపాపై ఆరోపణ
- పరామర్శల వల్ల ముగ్గురు చనిపోయారని ఆరోపణ
- ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్న

# రైతుల కోసం కేంద్రం

## రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' పథకం



- పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు పెరగనున్న డిమాండ్
- సీబీజీ ఉత్పత్తిని పది రెట్లు పెంచే లక్ష్యం
- సీబీజీకి ప్రభుత్వం మద్దతుతో స్థిర ధర
- కొత్త బయోగ్యాస్ ప్లాంట్లకు
- రూ.2 కోట్ల వరకు సాయం
- గ్రామీణ ఉపాధి, పెట్టుబడులకు ఊతం

వ్యవసాయ అవశేషాలు, పశువుల వ్యర్థాలతో అదనపు ఆదాయం పొందేలా రైతులకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక అవకాశం కల్పించింది. బయోగ్యాస్ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రూ.23,731 కోట్ల వ్యయంతో 'గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర క్యాబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. 2026-27 నుంచి 2035-36 వరకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం



గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి

# చంద్రబాబు, లోకేశ్ జోలికొస్తే తోలు తీస్తాం:




- విజయవాడలో వైసీపీ నేతల దీక్షపై బొండా ఉమా ఫైర్
- డీఎస్సీపై చర్చకు రమ్మంటే పారిపోయారని ఎద్దేవా
- వెల్లంపల్లి ఎక్కడ కనిపిస్తే అక్కడ కట్టేస్తామని హెచ్చరిక

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమా తీవ్రస్థాయిలో హెచ్చరించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వైసీపీ నేతలు చేపట్టిన నిరాహార దీక్ష వద్ద చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన ఘాటుగా స్పందించారు. డీఎస్సీ నిర్వహణలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు చేయడంపై మండిపడిన ఆయన... అసలు అక్రమాలపై చర్చకు రమ్మంటే వైసీపీ నేతలు పారిపోయారని ఎద్దేవా చేశారు.

# చేనేతలకు సీఎం చంద్రబాబు కానుక..

## ఒక్కో కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం



ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కార్మికుల సంక్షేమానికి, వారి వృత్తిని పరిరక్షించేందుకు ప్రజా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. చేనేత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో 'నేతన్న సేవలో' అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది.

- 'నేతన్న సేవలో' పథకం కింద ప్రతి చేనేత కుటుంబానికి రూ.25 వేల సాయం
- చేనేత దినోత్సవం సందర్భంగా చీరాలలో సీఎం చేతుల మీదుగా పథకం ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా 71,536 కుటుంబాలకు రూ.179 కోట్ల ప్రయోజనం
- ఉచిత విద్యుత్, 50 ఏళ్లకే పింఛన్లతో పాటు పలు సంక్షేమ పథకాల అమలు
- చీరాల పర్యటనలో నేతన్నలతో ముఖాముఖి భేటీ కానున్న సీఎం చంద్రబాబు

## పరామర్శల పేరుతో బలప్రదర్శన ఎందుకు?:

వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరామర్శల పేరిట బలప్రదర్శన చేస్తున్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. ఆయన బయట అడుగు పెడితే విధ్వంసం, అరాచకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. బాధితులను కాకుండా నిందితులను పరామర్శించడం ఏంటని జగన్‌ను నిలదీశారు. ఆయన పర్యటనల్లో చోటుచేసుకున్న ఘటనలకు సంబంధించిన వీడియోలను మీడియాకు ప్రదర్శించారు. "వైకాపా నేతలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. బెట్టింగ్‌లో నష్టపోయి మృతి చెందిన వ్యక్తి విగ్రహావిష్కరణకు జగన్ వెళ్లారు. ఆయన కారు కింద ఓ వ్యక్తి పడినా పట్టించుకోకుండా వెళ్లిపోయారు. అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా వైకాపా కార్యకర్తలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పరామర్శల సమయంలో మహిళలపై కూడా దాడులు జరుగుతున్నాయి. పోలీసులను బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు" అని ఆరోపించారు. పరామర్శల పేరుతో నిర్వహిస్తున్న బలప్రదర్శనల వల్ల ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని అనిత అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఒక్క మంచి పని అయినా జరిగిందా అని జగన్‌ను ప్రశ్నించారు.

## ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం

ఏదులాపురం మున్సిపాలిటీ గుదిమళ్లలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. ఆగస్టు 15న స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్లు అందజేస్తామని ఆయన కీలక ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం, అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి నెలకు నిర్ణీత ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ పథకం ద్వారా వృద్ధులు, విధవలు, నేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ బాధితులకు నెలకు రూ. 2,016 చొప్పున పింఛను అందజేస్తున్నారు. అలాగే దివ్యాంగులకు, తీవ్రమైన శారీరక రుగ్మతలు ఉన్నవారికి నెలకు రూ. 4,016 లభిస్తోంది. అంతేకాకుండా ÷ల్గ÷లేరియా బాధితులకు కూడా ప్రతి నెలా రూ. 2,016 ఆర్థిక సాయం అందుతోంది. సమగ్ర భూ సర్వే చేపట్టి 'భూ భారతి' ద్వారా లబ్ధిదారులకు డిజిటల్ మ్యాప్‌తో సహా భూమి హక్కు పత్రాలు అందజేసే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అనర్హుల వద్ద ఉన్న పాస్ పుస్తకాలను రద్దు చేస్తామని, అర్హులైన పేదలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశారు. అలాగే రెండు మూడు రోజుల్లోనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పక్రియను ప్రారంభిస్తామని పేర్కొన్నాడు. అంతే కాకుండా.. రాబోయే మొదటి పంటకే సాగునీరు అందిస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం పేదల భరోసా కోసం నిరంతరం శ్రమిస్తుందని ప్రజలు ఎవరూ అధైర్యపడకూడదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు.

## రైతుల కోసం కేంద్రం రూ.23,731 కోట్ల 'గోబర్‌ధన్' పథకం

దేశీయంగా 'కంప్రెస్డ్ బయోగ్యాస్' (సీబీజీ) ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే ప్రధాన లక్ష్యంగా కేంద్రం నిర్ణయించింది. రైతుల నుంచి సేకరించే పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు డిమాండ్ పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా విస్తరించనున్నాయి.

సీబీజీ ఉత్పత్తిదారులకు స్థిరమైన మార్కెట్ కల్పించేందుకు ప్రత్యేక కొనుగోలు విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. అలాగే సీబీజీకి ప్రతి ఎంఎంబీటీయూకు రూ.2,110 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించింది. దీనివల్ల ఉత్పత్తిదారులకు దీర్ఘకాలిక ఆదాయ భరోసా లభించనుంది.

కొత్తగా ఏర్పాటు చేసే సీబీజీ ప్లాంట్లకు రోజుకు ఒక టన్ను ఉత్పత్తి సామర్థ్యానికి గరిష్ఠంగా రూ.2 కోట్ల వరకు మూలధన సాయం అందించనున్నారు. ఇప్పటికే ఉన్న ప్లాంట్ల విస్తరణకు కూడా ఈ సాయం వర్తిస్తుంది. ముడి పదార్థాల సేకరణ, సేంద్రియ ఎరువుల తయారీ, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధికి కూడా ప్రోత్సాహం లభించనుంది. సీబీజీ ప్లాంట్లను గ్యాస్ పైప్‌లైన్లతో అనుసంధానించేందుకు అవసరమైన మౌలిక వసతులకు మద్దతు ఇవ్వనున్నారు. ఎంఎస్ఎంఈ ఆధారిత ప్రాజెక్టులకు రుణ హామీ పథకం కూడా అమలు చేయనున్నారు. దీంతో పెట్టుబడులు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని కేంద్రం భావిస్తోంది.

## చేనేతలకు సీఎం చంద్రబాబు కానుక..

12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 7వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా చీరాలలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి రూ.25,000 చొప్పున ఆర్థిక సాయం అందనుంది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 71,536 చేనేత కుటుంబాలకు మొత్తం రూ.179 కోట్లు జమ కానున్నాయి. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వనప్పటికీ, చేనేత వృత్తిని, దాని వారసత్వాన్ని కాపాడాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ బృహత్తర పథకాన్ని అమలు చేస్తోంది. ఈ కొత్త పథకంతో పాటు ఇప్పటికే ప్రభుత్వం చేనేత రంగానికి అనేక విధాలుగా మద్దతు అందిస్తోంది. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోంది. దీనివల్ల 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం చేకూరుతోంది. ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.150 కోట్లు వెచ్చిస్తోంది. అంతేకాకుండా, చేనేతల వృద్ధాప్య పింఛన్ వయసును 50 ఏళ్లకు తగ్గించి, రాష్ట్రవ్యాప్తంగా 85 వేల మందికి నెలకు రూ.4,000 చొప్పున పింఛన్ అందిస్తోంది. ఈ పింఛన్ల కోసం ఏటా రూ.420 కోట్లు ఖర్చు చేస్తోంది. చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ భరోసా వారి జీవనోపాధికి అండగా నిలుస్తోంది. చేనేత రంగాన్ని మౌలికంగా బలోపేతం చేసేందుకు కూడా ప్రభుత్వం దీర్ఘకాలిక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ రూపంలో రూ.79 కోట్లు అందించింది. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కు, రాజధాని అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. భవిష్యత్తులో విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల భారీ పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుండటం ఈ రంగ అభివృద్ధికి మరింత ఊతమివ్వనుంది.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు** ఈ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు చీరాలలో పర్యటించనున్నారు. ఉదయం 10:30 గంటలకు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి, వేటపాలెం మండలం కొత్తపేటకు చేరుకుంటారు. ఉదయం 11:05 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1:35 గంటలకు జాండ్రపేటలో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో నేతన్నలతో ముఖాముఖి నిర్వహిస్తారు. సాయంత్రం 4:10 గంటలకు కొత్తపేటలో టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశంలో పాల్గొని, తిరిగి క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు.

## చంద్రబాబు, లోకేశ్ జోలికొస్తే తోలు తీస్తాం

పోలీసుల అనుమతి లేకుండా రోడ్డుపై కూర్చుని చంద్రబాబు, లోకేశ్‌లను బూతులు తిడితే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. "శాంతియుతంగా నిరసన తెలపాలనుకుంటే ధర్నా చౌక్‌లో చేసుకోవాలి. అంతేకానీ రోడ్డుపై కూర్చుని మా నాయకులపై దాడి చేస్తామంటే చూస్తూ ఊరుకోం. తోలుతీస్తాం. వెల్లంపల్లి శ్రీనివాస్ ఎక్కడ కనిపిస్తే అక్కడ కట్టేస్తాం" అని హెచ్చరించారు. ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తే ఇకపై సహించేది లేదని, ప్రతిఘటన తప్పదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## జొన్న రైతులకు శుభవార్త

తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర రైతాంగానికి తీపి కబురు అందించారు. జొన్న పంట కొనుగోళ్లకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన రూ. 994 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ధాన్యం, పంటల కొనుగోలు విధానం వేగవంతంగా, పారదర్శకంగా సాగుతోందని, ఇది మొత్తం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రాష్ట్రంలో ఎరువుల పంపిణీని మరింత పారదర్శకం చేసేందుకు రూపొందించిన 'తెలంగాణ ఎరువుల యాప్' విజయవంతం కావడంతో, దాని ప్రమాణాల ఆధారంగానే కేంద్ర ప్రభుత్వం 'ఫెర్టిలైజర్ ఫీల్డ్ స్టాఫ్' (ఈఈ÷ూ) వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. ఈ నూతన ఎరువుల పంపిణీ విధానాన్ని నేటి నుంచి మరో 10 జిల్లాలకు విస్తరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, రైతులకు అవసరమైన ప్రోత్సాహకాలు, అవగాహన అందించాలని ఆదేశించారు. తెలంగాణను ఆయిల్ పామ్ ఉత్పత్తిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. ఇదే సమావేశంలో చేనేత రంగానికి సరికొత్త సాంకేతికతను జోడించేలా నిర్వహించిన హ్యాండ్లూమ్ హ్యాకథాన్ లో విజేతగా నిలిచిన ప్రతిభావంతులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# కాక్రోచ్ కదన కుతూహలమేమిటి?

నమ్మశక్యం కాని విషయాలు అప్పుడప్పుడు వాస్తవాలుగా పరిణమించడం భారతదేశ విలక్షణత. తమ చుట్టూ ఉన్న సమాజాన్ని మార్చివేయాలని అనునిత్యం అనేకానేక మంది ఆకాంక్షిస్తుంటారు. స్వప్న సాధకులు ఎంతమంది? అరుదు, చాలా అరుదు. కనుకనే ఉద్యమ భారతంలో 30 ఏళ్ల యువకుడు అభిజిత్ దీప్కే సాఫల్యాన్ని ఒక అసాధారణ విజయంగా మనం భావించి తీరాలి. 'కాక్రోచ్‌లు సంఘటితమవ్వాలి' అని మే 16న విజ్ఞప్తి చేసిన ఒక ట్వీట్ దేశవ్యాప్తంగా యువజనుల నిరసనోద్యమంగా ప్రజ్వరిల్లి అంతిమంగా ఒక కేంద్రమంత్రి రాజీనామాకు దారితీస్తుందని ఎవరు ఊహించారు? ఈ దేశంలో, నెల రోజుల క్రితం దీప్కే గురించి విన్నవారు ఎంతమంది? ఆయన ఏర్పాటు చేసిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)ని పట్టించుకున్నవారెంతమంది? మరి నేడు శంభాజీనగర్‌లోని దీప్కే నివాసం ఎదుట వందలాది టీవీ చానెళ్ల రిపోర్టర్లు, యూట్యూబర్లు, సీనియర్ రాజకీయ నాయకులు బారులు తీరుతున్నారు. ఆన్‌లైన్ ఫ్యాడ్‌గా అనేకమంది కొట్టిపారేసిన ఉదంతమే అనూహ్యంగా ఈ ఏడాది అతిపెద్ద రాజకీయ సంఘటనగా నిలిచింది. ఉద్యమ తక్షణ లక్ష్యం నెరవేరింది. అసలు సవాల్ ఇప్పుడే మొదలయింది. కాక్రోచ్ జనతా పార్టీ ఇప్పుడు ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే స్వతంత్ర బృందం (ప్రెజర్ గ్రూప్)గా ఉండిపోతుందా? లేక, ఎన్నికల రాజకీయాలలోకి దూకుతుందా? ఈ విషయమై దీప్కేను ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ప్రశ్నించాను (సామాజిక మాధ్యమాలలో అనేకమంది సైతం ఇదే ప్రశ్న అడుగుతున్నారు).. నా ప్రశ్నకు దీప్కే వెన్వెంటనే ఇలా సమాధానమిచ్చారు: 'సీజేపీని ఒక రాజకీయపార్టీగా మార్చే విషయం గురించి మేము ఆలోచించనే లేదు. ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకుల జవాబుదారీతనాన్ని డిమాండ్ చేసే నిరసనోద్యమంగా మాత్రమే ఉండిపోవాలని మేము భావిస్తున్నాము'. ఇటువంటి మాటలనే ఇండియా ఇంతకు ముందూ విన్నది. 2011లో అవినీతి నిర్మూలనోద్యమం ఉధృతంగా కొనసాగుతున్నప్పుడు రాజకీయాలలోకి ప్రవేశించే ఉద్దేశం తనకు ఎంతమాత్రం లేదని అరవింద్ కేజ్రీవాల్ పదే పదే ఉద్ఘాటించారు. రెండు సంవత్సరాల అనంతరం ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించింది ఆయనే కాదూ? విజయవంతమైన ప్రతి నిరసనోద్యమమూ అంతిమంగా ఒకే విధమైన సందిగ్ధావస్థ నెదుర్కోవటం కద్దు: నైతిక పలుకుబడిని రాజకీయ అధికారంగా మార్చుకోవడం ఎలా? ఈ సంకట పరిస్థితిని చాలా మంది కంటే దీప్కే మెరుగ్గా అర్థం చేసుకున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీతో పనిచేసిన అనుభవం దీప్కేకు ఉన్నది. ప్రజాగ్రహాన్ని ఎన్నికల విజయంగా ఎలా మార్చుకోవచ్చో ఆప్ నిరూపించింది. ఉద్యమ సాఫల్యంతో సమకూరిన నైతిక అధికారాన్ని, పోటీ రాజకీయాలలోకి ప్రవేశించిన తరువాత నిలబెట్టుకోవడం ఎంత కష్టమో అన్నదానికి కూడా ఆ పార్టీ ఒక దృష్టాంతం అయింది. ఎన్నికల రాజకీయాలలోకి దిగిన తరువాత పొత్తులు, రాజీలు, సంస్థాగత ఒత్తిళ్లు అనివార్యం కదా. వ్యవస్థపై ప్రజాగ్రహం మాత్రమే కాకుండా మరెన్నో అంశాలు కలిసివస్తేనే మౌలిక రాజకీయ మార్పును సాధించడం సాధ్యమవుతుంది. చరిత్ర సూచిస్తున్న సత్యమిది. సరైన సమయంలో సరైన నాయకుడు రంగంలో ఉండడం చాలా ముఖ్యం. అంతకంటే ముఖ్యంగా అతడి ప్రాభవ ప్రాబల్యాలకు ఒక స్పష్టమైన సామాజిక మద్దతు ఉండి తీరాలి. కేజ్రీవాల్ కేవలం అవినీతి నిర్మూలనోద్యమం ఆధారంగా ఢిల్లీ అధికారాన్ని కైవసం చేసుకోలేదు. అంతకంతకూ విస్తరిస్తోన్న పట్టణ మధ్యతరగతి వర్గానికి ఆయన రాజకీయ గొంతుక అయ్యారు. ఆ విస్తృత సామాజికవర్గం ఆలంబనతోనే కేజ్రీవాల్ తన అధికారోన్నతికి సోపానాలు నిర్మించుకున్నారు. తమిళనాడులో ఈ ఏడాది అసాధారణ రాజకీయ విజయం సాధించిన జోసెఫ్ విజయ్ కథ కూడా విశిష్టమైనది. సినీనటుడు అయిన విజయ్, తమిళ సమాజానికి విలక్షణమైన సినిమా సంస్కృతి, రాజకీయాలను కలగలిపి అద్భుత విజయాన్ని అందుకున్నారు. ద్రావిడ పార్టీల దశాబ్దాల ప్రాబల్యాన్ని ఎదుర్కొనేందుకు ఆయన ప్రధానంగా యువతరంపై ఆధారపడ్డారు. సంప్రదాయ కుల, వర్గ అంతరాలకు అతీతంగా యువ ఓటర్లు విజయ్ పట్ల ఆకర్షితులయ్యారు. ఆయనకు అద్వితీయ విజయాన్ని అందించారు. ప్రజల ధర్మాగ్రహం ఒక ఉద్యమాన్ని ప్రజ్వలింప జేయవచ్చు. అయితే అది అరుదుగా మాత్రమే ఎన్నికల సవాళ్లను సమర్థంగా ఎదుర్కొగలుగుతుంది. కాక్రోచ్ జనతా పార్టీ కీలక మద్దతుదారులు ఎవరు? ప్రశ్న పత్రాల లీక్‌లపై ఆగ్రహిస్తోన్న జెన్ జీ విద్యార్థులా? ఉద్యోగాన్వేషణలో వేసారుతున్న నిరుద్యోగ పట్టభద్రులా? భారత్ అనుపమానంగా సాధిస్తున్న అభివృద్ధిలో తమకు సముచిత రీతిలో వాటా లభించడం లేదని ఆగ్రహిస్తున్న దిగువ మధ్యతరగతి ప్రజలా? కొత్త రాజకీయ వ్యూహాలకు ప్రయత్నిస్తున్న అంబేడ్కర్ వాదులా? అధికారంలో ఏ పార్టీ ఉన్నా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించడంలేదని ఆగ్రహిస్తున్న ముప్ఫై ఏళ్ల లోపు వయసు ఉన్న నవ యువతరమా? ఈ ప్రశ్నలకు సమాధానం లభించనంతవరకు ఏ నిరసనోద్యమాన్ని అయినా సరే ఒక ఎన్నికల శక్తిగా మార్చడమనేది చాలా కష్టసాధ్యమవుతుంది. సీజేపీ విషయంలో మరో కారణం కూడా ఉన్నది. 2013లో ఢిల్లీలో, 2026లో తమిళనాడులో ఉన్న రాజకీయ పరిస్థితులకు నేటి జాతీయ రాజకీయ దృశ్యం పూర్తిగా భిన్నమైనది. ఇప్పుడు భారతీయ జనతా పార్టీ భారతదేశ ప్రధాన ఎన్నికల శక్తిగా వర్ధిల్లుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీర్తి చంద్రికలు కించిత్ మసకబారి ఉండవచ్చు గానీ ఆయన ఇప్పటికీ శిఖర సమానుడు. ఒక అజేయశక్తిగా వెలుగొందుతున్నారు. కేంద్ర కేబినెట్ మంత్రి రాజీనామాను అనివార్యం చేయడం విశిష్ట రాజకీయ విజయమే, సందేహం లేదు. అయితే మహాశక్తిమంతమైన బీజేపీ ఎన్నికల యంత్రాంగాన్ని ఓడించడం పూర్తిగా భిన్నమైన విషయం. అదంత తేలికైన వ్యవహారం కాదు. నిజానికి సీజేపీ బలం, ప్రభావశీలత అంతా కచ్చితంగా అది మరొక రాజకీయ పార్టీ కాకపోవడంలోనే ఉన్నది. సీజేపీ నిర్వహించిన జంతర్ మంతర్ ఆందోళన భారతీయ యువజనులను చైతన్యపరచడమే కాదు, సమస్త భారతీయుల మనసులపై చెరగని ముద్ర వేసింది. సంప్రదాయ పక్షపాత రాజకీయాలకు అతీతంగా ఒక విశాల ఆదర్శాన్ని అది ఆలంబనగా చేసుకున్నది. వ్యవస్థ పట్ల తమ అసంతృప్తిని, ఆగ్రహావేశాలను వ్యక్తం చేసేందుకు యువజనులకు అది ఒక వేదికను సమకూర్చింది. నీట్ ప్రశ్నపత్రాల లీక్ అందుకు తక్షణ ప్రేరణ అయినప్పటికీ తగ్గిపోతున్న అవకాశాలు, పెరుగుతున్న అసమానతలు, సామాన్య ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వాల ప్రతిస్పందనా రాహిత్యం మొదలైన వాటి పట్ల యువజనులలో లోతుగా గూడుకట్టుకున్న ఆవేదనలు, ఆందోళనల కారణంగానే సీజేపీ ఉద్యమం విస్తృతంగా ప్రతిధ్వనించింది, ప్రజల మద్దతును పొందింది. నైతిక పలుకుబడి చాలా విలువైనది. దానిని ఒకసారి కోల్పోతే తిరిగి పొందడమనేది అరుదుగా మాత్రమే సాధ్యమవుతుంది. ఒక ఉద్యమం ఎన్నికల రాజకీయాలలోకి ప్రవేశించిన క్షణమే ప్రతి నిర్ణయమూ ఏదో ఒక రీతిలో రాజీపడి తీసుకున్నదే అవుతుంది. ఉద్యమకారుడు క్రమంగా, తాను ఒకప్పుడు సవాల్ చేసిన వ్యవస్థలోనే భాగస్వామి అవుతాడు. బహుశా ఈ కారణంగానే సీజేపీ సదా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే స్వతంత్ర బృందంగా ఉండిపోవాలన్నది అభిజిత్ దీప్కే స్వాభావిక వైఖరిగా ఉన్నది. ఇది, కనీసం ప్రస్తుతానికి వివేకవంతమైన మార్గం. ఉద్యమించవలసిన సమస్యలా? నిరుద్యోగం, ప్రశ్న పత్రాల లీక్, విఫలమవుతున్న ప్రభుత్వ విద్యా వ్యవస్థలు, పోలీసు సంస్కరణలు, పర్యావరణ విధ్వంసం, వ్యవసాయరంగంలో నిత్య సంక్షోభం, బడుగు, బలహీన వర్గాల జీవన అవస్థలు... మొదలైనవి అనంతంగా ఉన్నాయి. ఈ సమస్యలను జరూరుగా పరిష్కరించవలసి ఉన్నదన్న విషయమై అన్ని పార్టీల మధ్య ఏకీభావం ఉన్నది. కనుక సీజేపీ ఈ సమస్యలపై ఉద్యమించాలి. ఏదో ఒక రాజకీయ పక్షం తరపున లేదా భావజాలానికి అనుగుణంగా వ్యవహరించడానికి బదులుగా ఆ సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి ప్రభుత్వమూ పూచీ వహించేలా సీజేపీ తన స్వతంత్ర గళాన్ని వినిపించాలి. ఎన్నికల రాజకీయాలలోకి ప్రవేశించాలనే ఆకాంక్ష సహజంగానే అంతరించదు. లక్ష్య సాధనలో సఫలమైన ప్రతి ఉద్యమమూ అంతిమంగా ఆ ఆకాంక్షను నెరవేర్చుకోవడానికి తపన పడుతుంది. అయితే చరిత్ర మరొక పాఠాన్ని నేర్పడం కూడా ఖాయం. రాజకీయాలలో మార్పు సాధించేందుకు ప్రతి ఉద్యమమూ ఒక రాజకీయ పార్టీగా పరిణమించవలసిన అవసరం లేదు. పార్లమెంటులో అధికారపక్షంగా వెలుగొందడానికి బదులుగా జాతీయ సంభాషణను ప్రగాఢంగా ప్రభావితం చేయడం ద్వారా కొంతమంది ప్రజా జీవితంపై చెరిగిపోని ముద్ర వేశారు. మహోన్నతుడైన బాబా సాహెబ్ అంబేడ్కర్ సైతం ఎల్లవేళలా ఎన్నికల్లో విజయం పొందలేకపోయారు. అయితే సామాజిక న్యాయం లక్ష్య సాధనకు నిబద్ధమైన అంబేద్కరిజం మరే భావజాలం కంటే కూడా భారతీయ రాజకీయాలను మౌలికంగా తీర్చిదిద్దింది. కొద్దిమంది సాధ్యమని ఊహించిన దానికంటే చాలా ఎక్కువ మార్పునే కాక్రోచ్ జనతా పార్టీ ఇప్పటికే సాధించింది. డిజిటల్ వేదికల ద్వారా సంఘటితమైన యువ భారతీయులు అధికారంలో ఉన్నవారు తమ మాటను విని తీరేలా చేయగలరనే విషయాన్ని సీజేపీ ఉద్యమం సందేహాతీతంగా రుజువు చేసింది. కాక్రోచ్ జనతా పార్టీ మరొక రాజకీయ పక్షంగా పరిణమిస్తుందా లేదా అనేది ఇప్పుడు దాదాపు ఒక అప్రస్తుత ఆలోచన. లక్షలాది యువ భారతీయులను అపూర్వ రీతిలో సంఘటితపరిచిన సీజేపీ విశ్వసనీయత, స్వతంత్రత, నిక్కమైన ఉద్యమ నిబద్ధతను కాపాడి నిలబెట్టడమే దాని వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు అసలైన పరీక్ష. ఒక పోరాటంలో విజయం సాధించడమనేది మొత్తం యుద్ధంలో గెలవడం ఎంతమాత్రం కానేకాదు. కాక్రోచ్‌ల పోరాట ప్రస్థానంలో మొదటి అధ్యాయం ముగిసింది.

## కొత్త ఉద్యమానికి కాక్రోచ్ పార్టీ శ్రీకారం.. దేశవ్యాప్తంగా 'క్యా బోల్తీ పబ్లిక్?'

జంతర్‌మంతర్‌లో నీట్ ప్రశ్నాపత్రం లీక్‌లపై చేపట్టిన ఆందోళనల తర్వాత దేశవ్యాప్తంగా ప్రజల్లోకి వెళ్లాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్ణయించింది. సెప్టెంబర్ నుంచి 'క్యా బోల్తీ పబ్లిక్?' పేరుతో దేశవ్యాప్త ప్రచార కార్యక్రమం చేపడుతున్నట్లు పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే ప్రకటించారు. ఛత్రపతి శంభాజీనగర్‌లో జరిగిన రెండు రోజుల జాతీయ కోర్ కమిటీ సమావేశం ముగిసిన తర్వాత దీప్కే మీడియాతో మాట్లాడారు. విద్యార్థులు, యువత, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. దేశంలో విద్య పూర్తిగా వ్యాపారంగా మారిందని దిప్కే విమర్శించారు. మొదటి తరగతి ప్రవేశానికే రూ.లక్షల ఫీజులు, భారీ విరాళాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మధ్యతరగతి, ఉద్యోగ కుటుంబాలు పిల్లలను చదివించడం భారంగా మారిందన్నారు. ఉన్నత విద్య, కోచింగ్ పేరుతో తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్య ప్రతి ఒక్కరి హక్కని, అది అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ అక్రమాలపై జరిగిన ఆందోళనల్లో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారని దిప్కే గుర్తుచేశారు. దేశంలో నిరుద్యోగం కూడా అత్యంత కీలక సమస్యగా మారిందన్నారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘంపై ప్రజల్లో విశ్వాసం దెబ్బతింటోందని వ్యాఖ్యానించారు. అధికారాన్ని ప్రశ్నించే స్వతంత్ర పాత్రను మీడియా పోషించాలని కోరారు. సీజేపీ ఎన్నికల్లో పోటీ చేయదని, ప్రజల హక్కుల పరిరక్షణ, పాలనలో సంస్కరణల కోసం ఒత్తిడి తెచ్చే శక్తిగా పనిచేస్తుందని దిప్కే స్పష్టం చేశారు.

# రాజకీయ ముసుగులో రౌడీయిజం

గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మూడున్నర గంటల పాటు ఆయా అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. స్థానిక ఎన్నికలకు మంత్రులు, కూటమి నేతలు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. కోర్టుల చీవాట్లు పెట్టినా వైసీపీ నేతలు యాగీ చేస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీపై వైసీపీ నేతలు ఇప్పుడు ధర్నాలు చేయడం ఏంటని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వైసీపీ నేతలకు అసలు రిజర్వేషన్ల గురించి తెలియదని విమర్శించారు. డీఎస్సీలో హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్లపై.. అందరికీ తెలపాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆదేశించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిన్న దేవరపల్లిలో పర్యటన సందర్భంగా రైతన్నల పొలాలను గొడ్డలి పార్టీ శ్రేణులు నాశనం చేశాయని ధ్వజమెత్తారు. ఓ మహిళ చిరు వ్యాపారి పొట్టగొట్టడంతో పాటు హిందూ దేవుళ్ల చిత్ర పటాలు పగలకొట్టడం ఆక్షేపణీయమని అన్నారు. పొగాకు బేళ్లను తొక్కి నాశనం చేసి పరామర్శ ముసుగు తగిలించుకున్నారని ఆగ్రహించారు. అనేకమంది రైతులు తనకు మెసేజ్‌లు పంపారని తెలిపారు. తమ పంట దెబ్బతిందని అన్నదాతలు తనకు వివరించారని అన్నారు. చివరకు జగన్ పరామర్శలు అంటే జనం భయపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. ఈ నెలాఖరుకు వెలుగొండ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రకాశం జిల్లా ప్రజలకు తాగునీటి కోసం నీళ్లు ఇస్తామని వెల్లడించారు. ఎల్‌నినో గురించి మంత్రులు ప్రజలకు తెలపాలని సూచించారు. ఇంత వర్షాభావం ఉన్న కూడా మంచినీటికి కూడా మనం నీళ్లు ఇస్తున్నామనేది ప్రజలకు వివరించాలని అన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం సందర్భంగా తొలిసారి థింసా గిరిజన నృత్యానికి గిన్నిస్ రికార్డు వచ్చిందని ప్రస్తావించారు. ఈ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం ఉత్తరాంధ్ర ప్రజల్లో ఓ సెంటిమెంట్‌ను తీసుకువచ్చిందని తెలిపారు. తమ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అక్కడ ల్యాండింగ్ కూడా సముద్రం మీద నుంచి వచ్చే విధంగా ఏర్పాటు చేశామని వివరించారు. స్వర్ణాంధ్ర, వికసిత భారత్ ఈ రెండు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంత్రుల ప్రసంగాల్లో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. క్వాంటం వ్యాలీ జనవరిలో ప్రారంభమవుతుందని ప్రకటించారు. 'దిశా' అనేది అసలు చట్టం రూపం నోచుకోలేదని సీఎం తెలిపారు. అయినా 'దిశా' పోలీస్ స్టేషన్లు, వాహనాలని చెప్పి హడావుడి చేశారని దుయ్యబట్టారు. 'దిశా' చట్టం అని పంపితే కేంద్రప్రభుత్వం తిరస్కరించి వెనక్కు పంపిందని ప్రస్తావించారు. రాజకీయ పార్టీల ముసుగులో క్రిమినల్స్ తయారవుతున్నారని మండిపడ్డారు. ప్రశాంతంగా ఉండే జిల్లాల్లో శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ మీటింగ్ అంటే లైసెన్స్ ఇచ్చినట్లుగా మందు తాగించి ప్రజలను తరలిస్తున్నారని ధ్వజమెత్తారు. గంజాయి బ్యాచ్‌ను జెన్ జీ అని చెప్పుకోవడం గొడ్డలి పార్టీకే చెల్లిందని ఎద్దేవా చేశారు. పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను మంత్రులే తీసుకోవాలని ఆదేశించారు. ఆక్వా రైతులకు ఆక్వాజోన్, నాన్ ఆక్వాజోన్ అనే తేడా లేకుండా రూ.1100కోట్లు విద్యుత్ రాయితీలు ఇచ్చామని ప్రస్తావించారు. ఆక్వా ఫీడ్ ఎక్స్‌పోర్ట్ 50శాతం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసిందని తెలిపారు. అగ్రిగోల్డ్ అంశంపై కేబినెట్‌లో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. అగ్రిగోల్డ్ వ్యవహారంలో కేబినెట్ సబ్ కమిటీ చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అగ్రిగోల్డ్ బాధితులు 11 రాష్ట్రాల్లో ఉన్నారని చెప్పారు. అగ్రిగోల్డ్ బాధితులకు సాధ్యమైనంతవరకు త్వరగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. భూములు వేలం వేయడంలో సరైన ధర రావాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వేలంతో పాటు ఇతర ప్రత్యామ్నాయాలు కూడా చూడాలని కేబినెట్ సబ్ కమిటీకు సూచించారు. ఇప్పటికే 15 ఏళ్లు పూర్తి అయిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. కేబినెట్ సబ్ కమిటీ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఈ నెల 13వ తేదీన సీడ్ యాక్సెస్ రోడ్డును ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. సీడ్ యాక్సెస్ రోడ్డులో సీఎం కాన్వాయ్ ప్రయాణించి నేరుగా ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు వస్తుందని వెల్లడించారు. అక్కడ వాటి తాళాలను ముఖ్యమంత్రికి అందజేస్తారని చెప్పారు. విజయదశమి నాటికి మంత్రుల క్వార్టర్స్‌ను సిద్ధం చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## పార్లమెంట్‌లో స్కిట్: రాహుల్ గాంధీ సహా విపక్ష ఎంపీలపై కోర్టులో ఫిర్యాదు

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు మరో నలుగురు విపక్ష ఎంపీలపై బిహార్‌లోని ఒక కోర్టులో ఫిర్యాదు నమోదైంది. అయోధ్య రామాలయ విరాళాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ పార్లమెంట్ ఆవరణలో ఒక స్కిట్ ప్రదర్శించిన నేపథ్యంలో ఈ ఫిర్యాదు దాఖలైంది. వారి చర్య సనాతన ధర్మ అనుచరుల మనోభావాలను దెబ్బతీసిందని పిటిషనర్ ఆరోపించారు. జమూయి సివిల్ కోర్టులో సీనియర్ న్యాయవాది రాజీవ్ రంజన్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో 1004/2026 నంబర్‌తో ఈ కేసు నమోదైంది. దీనిపై తదుపరి విచారణ తేదీని కోర్టు త్వరలో ఖరారు చేయనుంది. ఈ ఫిర్యాదులో రాహుల్ గాంధీతో పాటు పూర్ణియా స్వతంత్ర ఎంపీ రాజేశ్ రంజన్ అలియాస్ పప్పు యాదవ్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు అవధేశ్ ప్రసాద్, రుచి వీర, ధర్మేంద్ర యాదవ్‌లను ప్రతివాదులుగా చేర్చారు. "రాహుల్ గాంధీ, పప్పు యాదవ్ తదితరులు సనాతన ధర్మ అనుచరుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచారు. తమను తాము హైలైట్ చేసుకోవడానికే ఎంపీలు ఈ నాటకాన్ని ప్రదర్శించారు" అని న్యాయవాది రాజీవ్ రంజన్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా జులై 31న లోక్‌సభ మకర్ ద్వార్ వెలుపల ఈ స్కిట్‌ను ప్రదర్శించారు. ఇందులో పప్పు యాదవ్ పూజారి వేషధారణలో ఒక విరాళాల పెట్టెతో కూర్చోగా, రాహుల్ గాంధీ సహా ఇతర ఎంపీలు భక్తులుగా వచ్చి అందులో డబ్బులు వేశారు. ఆ తర్వాత పప్పు యాదవ్ ఆ డబ్బును తన జేబులో వేసుకోవడం, దాన్ని మరో ఎంపీ ప్రశ్నించడం వంటి సన్నివేశాలను ప్రదర్శించారు.

## కృష్ణా నీటి వాటాలను తేల్చండి

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఛైర్మన్‌కు ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. కృష్ణా జలాల అంశంపై చర్చించేందుకు బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కోరారు. శ్రీశైలం, సాగర్‌లో అందుబాటులో ఉన్న నీటిలో ఏపీ, తెలంగాణ వాటాలు ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరముందని ఏపీ ప్రభుత్వం అభిప్రాయపడింది. రెండు రాష్ట్రాలకు నీటి కేటాయింపులపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరింది. నీటి వాటాల సింగిల్ పాయింట్ అజెండాతో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. బోర్డు లేదా త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది.

# డీఎస్సీ స్కాంపై వైఎస్సార్‌సీపీ రిలే నిరాహార దీక్షలు






## బాధ్యత వహిస్తూ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి: మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి డిమాండ్

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 6 ( నంది పత్రిక )** కూటమి ప్రభుత్వంలో జరిగిన డీఎస్సీ అక్రమాలు, అమలుకాని నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి డిమాండ్ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు, విద్యార్థులకు మద్దతుగా నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ కూడలి వద్ద నంద్యాల నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువత, విద్యార్థులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో నేటి నుండి నాలుగు రోజుల పాటు చేపట్టే రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, దీక్షలో కూర్చున్న వారికి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పూలమాలలు వేసి రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష, రాష్ట్ర సీఈసీ మెంబర్ మాజీ మార్కుఫెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సాయినాథ్ రెడ్డి, నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ శశికళ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మా బన్నిస, నంద్యాల జిల్లా కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు ఇంచార్జ్ లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మీడియాతో శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ:

**అభ్యర్థుల ఆవేదనను అర్థం చేసుకోవాలి:**

ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాలనే ఏకైక లక్ష్యంతో రాత్రింబవళ్ళు కష్టపడి పరీక్షలు రాసిన అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి అర్హత సాధించిన వారికి దక్కాల్సిన ఉద్యోగాలను అర్హత లేని వారికి కట్టబెట్టడంతో అభ్యర్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. జీఓలతో మార్చేసి.. అక్రమాలకు తెరలేపారు: కూటమి ప్రభుత్వం జీఓల మీద జీఓలు ఇస్తూ పరీక్షా విధానాన్ని పూర్తిగా మార్చేసిందని, ఎంపిక ప్రక్రియలో అనేక అక్రమాలు, అవకతవకలు జరిగాయని ఆరోపించారు. వీటిపై డీఎస్సీ అభ్యర్థులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ప్రశ్నించినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం దారుణమన్నారు. సిబిఐ (జదీ×) విచారణ చేపట్టాలి: 2025 డీఎస్సీ ఎంపికలో, ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాలో అర్హత లేని వారికి ఉద్యోగాలు కల్పించి, అసలైన అర్హులకు మొండిచేయి చూపారని ఆరోపించారు. ఈ మొత్తం డీఎస్సీ వ్యవహారంపై తక్షణమే సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను, నిరుద్యోగులను వంచించారు: ఎన్నికల ముందు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకున్న కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను నట్టేట ముంచిందని విమర్శించారు. రూ.7 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకపోవడం వల్ల లక్షలాది మంది పేద విద్యార్థులు చదువులకు దూరమయ్యే పరిస్థితి దాపురించిందన్నారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే చర్యలకు స్వస్తి పలికి, బాధితులైన డీఎస్సీ అభ్యర్థులకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారి తరపున పోరాటం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, విద్యార్థి, నిరుద్యోగ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







# విద్యార్థులు చదువుతో పాటు ప్రతిభా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి





## అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్‌తో హరిత, కాలుష్యరహిత పాఠశాలలే లక్ష్యం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, ఆగస్టు 06(నంది పత్రిక):–** విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకుని అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. గురువారం పాణ్యం మండలం నెరవాడలోని బి.సి. రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, పాఠశాల ఆవరణలో నిర్వహించిన అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో దాదాపు 1,625 మొక్కలను నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో దాదాపు గంటసేపు మమేకమైన కలెక్టర్, విద్య, వ్యక్తిత్వ వికాసం, పోటీ పరీక్షల సన్నద్ధత, సామాజిక విలువలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రేరణాత్మకంగా మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెరుగైన మార్కులతో పాటు విశ్లేషణాత్మక ఆలోచన, సమస్యల పరిష్కార నైపుణ్యం, కమ్యూనికేషన్ సామర్థ్యం కూడా విద్యార్థులకు అత్యంత అవసరమని అన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుంటూ సందేహాలను నిర్భయంగా నివృత్తి చేసుకోవాలని, పీర్ గ్రూప్ లెర్నింగ్, గ్రూప్ డిస్కషన్ల ద్వారా విజ్ఞానాన్ని మరింత విస్తరించుకోవాలని సూచించారు. వైఫల్యాలను నిరాశగా కాకుండా విజయానికి పునాదిగా మలుచుకోవాలని, భవిష్యత్తులో సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా, ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థులు సంగీతం, క్రీడలు, నృత్యం, కళలు వంటి సహపాఠ్య కార్యక్రమాల్లో కూడా ప్రతిభ కనబరిస్తే సంపూర్ణ వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పాఠశాలలో మెరిట్ ఆధారంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా కృషి చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, పాఠశాలల్లో చేపడుతున్న అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్, నెట్ జీరో కాన్సెప్ట్ వంటి కార్యక్రమాలు భావితరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు. కార్బన్ పదార్థాల తగ్గింపు, వ్యర్థాల రహిత పాఠశాలల ఏర్పాటు, వర్షపు నీటి సంరక్షణ, సహజ వనరుల పరిరక్షణ లక్ష్యంగా ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, సోక్ పిట్స్, కంపోస్ట్ పిట్స్ ఏర్పాటు చేసి ప్రతి నీటి చుక్కను భూగర్భంలోకి ఇంకించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. తడి వ్యర్థాలతో కంపోస్ట్ తయారు చేసి మొక్కలకు ఎరువుగా వినియోగించడం, పొడి వ్యర్థాలను రీసైక్లింగ్‌కు పంపించడం ద్వారా జీరో వేస్ట్ నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పచ్చ, నీలం, ఎరుపు రంగుల డస్ట్‌బిన్లను ఏర్పాటు చేసి వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వెంటనే బోర్‌వెల్, మోటార్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మరుగుదొడ్ల మరమ్మతులు పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. 'క్యాచ్ ది రెయిన్', 'జలధార–జలహారతి' కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, పౌర బాధ్యత వంటి అంశాల్లో నెరవాడ బి.సి. రెసిడెన్షియల్ పాఠశాలను ఆదర్శ విద్యాసంస్థగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సూర్యనారాయణ, విద్యార్థులు, ప్రిన్సిపాల్, స్కూల్ కమిటీ సభ్యులు, ఏపీడీ, స్థానిక ఎంఈఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లిష్ విద్య అవసరం: మదర్సాలపై మాధవీలత కీలక వ్యాఖ్యలు

బీజేపీ నేత మాధవీలత మదర్సాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. మదర్సాలలో జాతీయ గీతం 'జన గణ మన', జాతీయ గేయం 'వందేమాతరం' ఆలపించడాన్ని తప్పనిసరి చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడంతో పాటు, వారికి ఆంగ్ల విద్యను కూడా అందించాలని సూచించారు. హైదరాబాద్‌లో ఆమె మాట్లాడుతూ, "ఇది కేవలం మద్దతు తెలపాల్సిన విషయం కాదు. వాస్తవాలను గుర్తించాల్సిన అంశం. మదర్సాలలో ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టాలి. అక్కడి పిల్లలను బాహ్య ప్రపంచానికి పరిచయం చేయాలి. వారిలో దేశభక్తిని పెంపొందించాలి. వందేమాతరంతో పాటు జాతీయ గీతాన్ని తప్పనిసరిగా ఆలపించాలి. 'భారత్ మాతాకీ జై' అని నినదించేలా విద్యార్థులను సిద్ధం చేయాలి" అని పేర్కొన్నారు.

విద్యాసంస్థలలో వందేమాతరం ప్రాముఖ్యతపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో మాధవీలత చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇటీవలే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కూడా గుర్తింపు పొందిన మదర్సాలలో వందేమాతరం ఆలపించడాన్ని తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే, ప్రభుత్వ నిర్ణయాన్ని కొందరు కలకత్తా హైకోర్టులో సవాలు చేశారు. గత లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా మాధవీలత పోటీ చేసిన విషయం తెలిసిందే.

## ఖాజీపేట మండల వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలిగా మహానంది ప్రభావతమ్మ




**నంది పత్రిక ప్రతినిధి ఖాజీపేట జూలై 06** ఖాజీపేట మండలం త్రిపురవరం గ్రామానికి చెందిన మహానంది ప్రభావతమ్మను వైఎస్సార్‌సీపీ ఖాజీపేట మండల మహిళా విభాగం అధ్యక్షురాలిగా పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ సందర్భంగా తనకు ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలందరి సహకారంతో మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన కుమారుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి మహానంది వినోద్ కుమార్ రెడ్డి పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన ప్రోత్సాహం తనకు మరింత బాధ్యతను కల్పించిందన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు మహిళలను చైతన్యపరిచి, మండలంలో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని మహానంది ప్రభావతమ్మ తెలిపారు.

# ఏపీలో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ నియమకాలు ప్రతిపాదనలు..

**నందిని ప్రతినిధి, ఆగస్టు 6, కడప జిల్లా..**అమరావతి. ఏపీలో ప్రభుత్వ పాఠశాలలో 6,534 మంది అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ ఒప్పంద ప్రాతిపదిక నియమించాలని విద్యాశాఖ ప్రతిపాదించింది. ఈ నియమకాల ద్వారా స్కూల్ అసిస్టెంట్కు నెలకు₹12,500, ఎస్జీటీలకు₹10,000 చొప్పున వేతనం చెల్లించనున్నారు. ఆదర్శ పాఠశాల సంఖ్య పెరగడంతో ఈసారి ఖాళీల భారీగా పెరిగాయి. ఇన్స్ట్రక్టర్ భర్తీ పూర్తయిన వెంటనే బదిలీలపై నిలిచిపోయిన 723 చేయాలని విద్యాశాఖ ఆమోదించింది

## కడప అసెంబ్లీ శాసనసభ్యురాలు మరియు ప్రభుత్వ వైపు రెడ్డప్ప మాధవి మరియు తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి...



**నంది ప్రతినిధి, ఆగస్టు 6, కడప జిల్లా.** కడప అసెంబ్లీ శాసనసభ్యులు మరియు ప్రభుత్వం రెడ్డప్ప మాధవి మరియు తెలుగుదేశం పార్టీ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 13 డివిజన్లో జరుగుతున్న ఇంటింటి కార్యక్రమంలో భాగంగా ఓం శాంతి నగర్ 16 మరియు 17 22 రోడ్లలో ప్రజలకు కంప్లైంట్ మేరకు ఎత్తుగా పెరిగిన పిచ్చి మొక్కలను జెసిబి తో తొలగించ డమైనది. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళ టిడిపి కార్యకర్తలు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ మరియు 13వ డివిజన్ ఇంచార్జి చిట్టిపోయిన సుబ్బరాయుడు యాదవ్ మరియు చిట్టి బోయిన కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు

## 40 ఏళ్లుగా పరిష్కారం కాని డ్రైనేజీ సమస్య.. కొత్త పత్తూరు ప్రజల ఆవేదన



**నంది పత్రిక ప్రతినిధి ఖాజీపేట జూలై 06** వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేట మండలం కొత్త పత్తూరు గ్రామంలో గత 40 సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్య పరిష్కారం కాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు కురిసిన ప్రతిసారి మురుగునీరు రోడ్లపై నిలిచిపోవడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడటంతో పాటు దుర్వాసన, దోమల సమస్య అధికమవుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో గ్రామానికి వచ్చిన నాయకులకు గ్రామస్తులు తమ సమస్యను వివరించి, డ్రైనేజీ నిర్మాణానికి తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఖాజీపేట మండలం టీడీపీ ఉపాధ్యక్షుడు జిలానీ బాషా మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సమస్యకు ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇరగం రెడ్డి ప్రతాప్ రెడ్డి, అచ్చుకట్ల జిలాన్, ఫరూక్, అహమ్మద్, కమలాపురం గౌస్, అసిఫ్, నూరుల్లా, జెండాల మహబూబ్ బాషా, ఎం.ఎస్. సలీమ్, అబ్దుల్, పూల సుల్తాన్ అహమ్మద్, నంద్యాల సుబ్బయ్య యాదవ్, జైలు సుబ్బరాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై వైయస్సార్ సిపి రిలే నిరాహార దీక్షలు...



**నంది ప్రతినిధి, ఆగస్ట్ 6, కడప జిల్లా.** డీఎస్సీ అక్రమాలపై వైఎస్ఆర్సిపి రిలే నిరాహార దీక్షలు. కమలాపురం ఇంచార్జ్ నరేష్ రామాంజనేయులు రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కమలాపురం స్థానిక పార్టీ కార్యాలయం వైఎస్ఆర్ సీపీ కమలాపురం మండల నాయకులు రిలే నిరాహార దీక్షలు. దీక్షలో పాల్గొన్న జిల్లా నియోజకవర్గ మండల నాయకులు విద్యార్థులు కార్యకర్తలు. దీక్ష ప్రధాన డిమాండ్లపై గల మెత్తని వైయస్సార్ సిపి నాయకులు. 20 25 లో జరిగిన డీఎస్సీ అక్రమాలపై సిబిఐ వెంటనే విచారణ జరపాలి. అక్రమాలపై బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి 3000 చెల్లించాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు చేపట్టిన వైయస్సార్ సిపి

## వైయస్సార్ కడప నగరంలో ఉత్కంఠ భరిత నిరాహార దీక్షలు..

**నందిని ప్రతినిధి, ఆగస్టు 6, కడప జిల్లా.** వైయస్సార్ కడప జిల్లా కడప నగరం వన్టౌన్ సర్కిల్ దిశా పోలీస్ స్టేషన్ ముద్ర కడప జిల్లా యూత్ అధ్యక్షులు దేవి రెడ్డి ఆదిత్య నగర అధ్యక్షుడు గుంటి నాగేంద్ర పబ్లిక్ సిటీ జోనల్ అధ్యక్షుడు సిహెచ్ వినోద్ మరియు వాలంటరీ విభాగం నగర అధ్యక్షుడు వంశీ ఆధ్వర్యంలో విద్యార్థులు మరియు నిరుద్యోగుల సమస్యలపై చేపట్టిన రిలే నిరాహార దీక్షయంగా ప్రారంభమయ్యాయి. తొలుత దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. దీక్షను ప్రారంభించిన సంఘీభావం తెలిపిన ప్రముఖులు కే సురేష్ బాబు రాష్ట్ర సి ఈ సి సభ్యులు, ఆంజద్ భాషా రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం, గురు మోహన్ కడప అసెంబ్లీ పరిశీలకులు, మాసిన్ బాబ్జి ఎ స్ ఇ సి నెంబర్, తెలుగు పులి వెంకటసుబ్బమ్మ కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు, పులి సునీల్ కుమార్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పాకా సురేష్ మాజీ మేయర్, నిత్యానంద రెడ్డి మాజీ డిప్యూటీ మేయర్. మరియు ఇతర నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## జెన్జ్ నీ చూసి మోడీ గారు భయపడ్డారు



ఈరోజు దేశవ్యాప్తంగా విద్యార్థులు,యువత ఎదుర్కొంటున్న సమస్యలు, నిరుద్యోగ,విద్య అవకాశాలు మరియు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంబంధించి జరిగిన నిరసన కార్యక్రమానికి సంఘీభావంగా ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ డిస్టిక్ ప్రెసిడెంట్ నంది మండలం వెంకటసుబ్బయ్య గారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది నంది మండలం వెంకటసుబ్బయ్య గారు మాట్లాడుతూ జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు, విద్యార్థులు యువత తమ ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకుని అవకాశం కల్పించాలని.వారి స్వరాన్ని అణచివేసే చర్యలకు బదులుగా వారి సమస్యలకు పరిష్కారం చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నది, యూత్ కాంగ్రెస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ముత్రతోటి విజయకుమార్ , యూత్ కాంగ్రెస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కాజా మైనుద్దీన్, స్టేట్ జనరల్ సెక్రెటరీ చెన్నూర్అబ్బాస్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ అవినాష్

## ఎమ్మెల్యే గల్లా మాధవి జన్మదినం: జిజిహెచ్ వద్ద ఘనంగా అన్నదానం



**నందిపత్రిక -ప్యాపిలి** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి గల్లా మాధవి జన్మదినాన్ని పురస్కరించుకుని, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లే ఈశ్వర్ వడ్డెర ఆధ్వర్యంలో గుంటూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద గురువారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు, వారి సహాయకులకు పేదలకు నాయకులు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లే ఈశ్వర్ వడ్డెరతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు టిడిపి రాష్ట్ర యువ నాయకులు చల్లా అనుదీప్ కుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు వడ్డెర కుల బంధువులు విశేష సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లే ఈశ్వర్ వడ్డెర ఇతర ముఖ్య నాయకులు మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే గల్లా మాధవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ప్రజాసేవలో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మొక్కలు నాటిన అధికారులు





**బండి ఆత్మకూరు ఆగస్టు 6:** బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాల లో అధికారులు గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆల్ట్రా హైడెన్సిటీ ప్లాంటేషన్ ( అనంత అరణ్య ) కార్యక్రమంలో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్ లీలావతి, ఎంపీడీవో గాయత్రి, ప్రిన్సిపాల్ ఆబుదూర్ రఫీ తదితరులు మొక్కలు నాటారు. నెలరోజుల క్రితమే ఈ ప్రాంతంలో ఉపాధి కార్మికులు గుంతలు తీసే కార్యక్రమాన్ని చేపట్టారు. గుంతలు తీసిన ప్రాంతాలలో మామిడి నేరేడు ఎర్రచందనం పనస లతోపాటు 90 రకాల జాతులకు చెందిన వివిధ మొక్కలను నాటడం జరిగిందని విబిజీ రామ్ జి అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ వసుధారెడ్డి తెలిపారు. ఐదు రకాల సైజులలో ఈ మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ మొక్కలనాటే కార్యక్రమాన్ని చేపట్టడం వల్ల భవిష్యత్తులో ఫలసాయాన్ని ఇవ్వడంతో పాటు, పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని, విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా కూడా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విబిజి రాంజీ ఫీల్డ్ అసిస్టెంట్లు నాగరాజు,హుసేని, శివ నాగరాజు, రామయ్య సుబ్బన్న, టెక్నికల్ అసిస్టెంట్ రోజా రాణి, ఈసీ రమేష్ నాయుడు, మేటీ మహేష్ తో పాటు వేతనదారులు, గ్రామస్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 98.జివో బాధితులకు న్యాయం చేయాలి.. లేని పక్షంలో ఛలో అసెంబ్లీ :సీపీఐ,సిపిఎం

### కేజీ రహదారిపై మోకాళ్లపై నిరసన

**నందికొట్కూరు ఆగస్టు 6(నంది పత్రిక )**1986లో శ్రీశైలం ప్రాజెక్టు కై సర్వస్వం త్యాగం చేసి నిర్వసితులైన 98జిఓ బాధితులకు ఉద్యోగాలు కల్పించకుండా హామీలకే పరిమితమై మోసం చేస్తున్నారని గత ప్రభుత్వం లో పెట్టిన అక్రమ కేసుల వల్ల కోర్ట్ కు తిరగాల్సిన పరిస్థితి ఉందని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన ఈ ప్రభుత్వమైన న్యాయం చేయాలని లేని పక్షం లో ఉద్యమం ఉధృతం చేస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం రమేష్ బాబు, సిపిఎం నాయకులు పక్కిర్ సాహెబ్, రాజు, నీటి ముంపు సంఘం నాయకులు జయన్న, నాగసేన రెడ్డి లు హెచ్చరించారు.గురువారం 134వ రోజు చేస్తున్న దీక్ష శిబిరాం ఎదుట కళ్ళకు నల్ల రిబ్బన్ లతో రాస్తా రోకో నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలు నుండి ఉద్యోగాల కోసం అనేక పోరాటాలకు కొనసాగిస్తున్నప్పటికీ కనికరించడం లేదన్నారు. ఇప్పటికే 30 మంది మరణించడం వల్ల తమ కుటుంబాల అనాధాలుగా మిగిలారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని వారి కుటుంబంలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. చాలామంది 60 సంవత్సరాలు వయసు దగ్గర పడుతుందన్నారు. ఇంకా ఎప్పుడు న్యాయం జరుగుతుందని వారు ప్రశ్నించారు.కుటుంబాలు వదిలి 134రోజులు గా దిక్ష లు చేస్తున్న స్పందించక పోవడం చాలా బాధాకరం అన్నారు.రాష్ట్ర సీఎం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే ఉద్యోగాలు కల్పించాలన్నారు. పేద నిరుద్యోగులు ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు ప్రజలు రైతులు సస్య శ్యామలంగా ఉన్నారంటే వీరి త్యాగ ఫలితమే అని అలాంటి వారిని పట్టించుకోక పోవడం తగదన్నారు. తక్షణమే ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త దర్న చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో నీటి ముంపు నిరుద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# పెద్దపులి దాడిలో రెండు ఆవులు మృతి







బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 6: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సింగవరం గ్రామానికి సమీపంలో ఉన్న ఆముదాల చెరువు వద్ద ఉన్న ఆవుల మందపై పెద్దపులి గురువారం తెల్లవారుజామున పంజా విసిరి దాడి చేసింది. మందపై కి దూకిన పెద్దపులి ఒక ఆవుపై దాడి చేసి, మెడ కొరికి రక్తం తాగేసింది. మరో ఆవుపై కూడా దాడి చేసి ఈడ్చుకొని వెళ్తూ ఉండగా మంద కాపలాదారుడు మద్దిలేటి నాయక్ పెద్దపులిని నిలువరించే ప్రయత్నం చేశాడు. దీనితో పెద్దపులి మద్దిలేటి నాయక్ పై కూడా దాడి చేయాలని ప్రయత్నించడంతో అతను అక్కడి నుండి భయపడి పారిపోయాడు. ఆవులపై దాడి చేసిన పెద్దపులి రక్తం తాగిన పిదప సమీపంలోని అటవీ ప్రాంతంలోకి పారిపోయింది. గడివేముల మండలం గని తాండాకు చెందిన మద్దిలేటి నాయక్ అనే కాపరి ఆముదాల చెరువు వద్ద చిన్నపాటి గుడిసె వేసుకొని ఆవులను కాపుకుంటున్నాడని తెలుస్తోంది. పెద్దపులి ఆవులపై దాడి చేసిన సంఘటన నంద్యాల జిల్లాలో దావానలంలా వ్యాపించింది. సంఘటన తెలిసిన వెంటనే సింగవరం గ్రామానికి చెందిన నబిరసూల్, రామసుబ్బయ్య, ధనుంజయుడు, మల్లికార్జున సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ విషయాన్ని ఫారెస్ట్ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝూ, సెక్షన్ ఆఫీసర్ నాగరాజు అటవీ సిబ్బంది ప్రొటెక్షన్ వాచర్లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దాడి చేసిన పరిసర ప్రాంతాలను, పెద్దపులి పాదముద్రలను గుర్తించిన అనంతరం ఆవులపై పెద్దపులి దాడి చేసిందని అటవీ అధికారులు నిర్ధారించారు. మృతి చెందిన రెండు ఆవులు సోమయ్య పల్లె గ్రామానికి చెందిన తెలుగు సుబ్బరాయుడు, శీనుకు చెందినవిగా గుర్తించారు. మృతిచెందిన ఆవుల కళేబరాలకు పరిశీలించేందుకు పార్నపల్లె పశువైద్యాధికారి జోష్న ను ఈ ప్రాంతానికి రప్పించారు. చనిపోయిన ఆవుల విలువ ఏ మేరకు ఉంటుందని విషయాన్ని పశువైద్యాధికారి నిర్ధారించాల్సి ఉంటుంది. వైల్డ్ లెఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 సెక్షన్ 11 మరియు 62 ప్రకారం, పులి దాడిలో మరణించిన ఆవుల యజమానులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝూ తెలిపారు. మృతి చెందిన ఆవులకు అటవీ సిబ్బంది అంతిమ సంస్కారాలను నిర్వహించారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :** సింగవరం గ్రామ సమీపంలోని ఆముదాల చెరువు వద్ద పులి దాడి చేసిన నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. సోమయాజుల పల్లె, సింగవరం, రామాపురం, గాలి చెన్నయ్యపాలెం, లింగాపురం, నెమళ్ల కుంట, గ్రామాలతో పాటు ఈర్నపాడు గ్రామానికి సమీపంలో ఉన్న నాయుని చెరువు, మణికంఠపురం ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పైన పేర్కొన్న గ్రామ ప్రజలందరూ పశువులను మేపుకునేందుకు అటవీ ప్రాంతానికి వెళ్లరాదని, ప్రజలు కూడా ఈ ప్రాంతంలో తిరగరాదని హెచ్చరిస్తున్నారు.

# బలపనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





### లీప్ యాప్‌లో సకాలంలో వివరాలు నమోదు చేయండి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**పాణ్యం/నంద్యాల బ్యూరో, ఆగస్టు 06(నంది పత్రిక):-** పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంపు, డ్రాపౌట్‌ల నివారణతో పాటు లీప్ (లీప్) యాప్‌లో సమాచారాన్ని సకాలంలో, ఖచ్చితంగా నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం పాణ్యం మండలం బలపనూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యా బోధన, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల నిర్వహణ, లీప్ యాప్‌లో నమోదవుతున్న వివరాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాల మెరుగుదలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి పాఠశాల కేటాయించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను నిర్దేశిత గడువులోగా పూర్తి స్థాయిలో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి నెల లీప్ యాప్‌లో నమోదయ్యే సమాచారం ఖచ్చితంగా, సకాలంలో ఉండేలా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. తల్లిదండ్రులందరి వివరాలను లీప్ యాప్‌లో పూర్తిస్థాయిలో నమోదు చేయడంతో పాటు యాప్ వినియోగంపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థుల నమోదు పెంపు, డ్రాపౌట్‌ల పూర్తిస్థాయి నివారణ, అవుట్ ఆఫ్ స్కూల్ పిల్లల గుర్తింపు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతం మెరుగుదలపై మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు నిరంతరం దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు మెరుగైన అభ్యాస వాతావరణం కల్పించడం

ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఆహారం నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు, వంటశాల నిర్వహణను తనిఖీ చేసి విద్యార్థులకు పోషకాహారం నాణ్యంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, విద్యాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన విద్యా ప్రమాణాలను ప్రతి పాఠశాల తప్పనిసరిగా సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కేపీఐల అమలులో నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# సి.బెలగల్ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన ... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్





**మహిళలపై జరిగే నేరాలపై తక్షణమే స్పందించాలి.**

**మహిళల భద్రత, బాల్యవివాహాల నిర్మూలనకు, సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి.**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** గురువారం సి.బెలగల్ పోలీసు స్టేషన్‌ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, నమోదైన కేసులు, పెండింగ్ కేసుల పురోగతి, నిందితుల అరెస్టులు, దర్యాప్తు స్థితిగతులను సమీక్షించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రాపర్టీ కేసులను త్వరితగతిన ఛేదించి రికవరీలు చేపట్టాలని సూచించారు.ప్రజల్లో భద్రతాభావం పెంపొందేలా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర సేవలు అందించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.మహిళలపై జరిగే నేరాలపై తక్షణమే స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అలాంటి ఘటనలను అడ్డుకోవాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడిన బాధితులకు సకాలంలో స్పందించి, నష్టపోయిన సొమ్ము తిరిగి పొందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని, సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ సైబర్ హెల్ప్‌లైన్ 1930 గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. కర్నూలు ఎస్పీ తో పాటు కోడుమూరు సీఐ తబ్రేజ్, సి.బెలగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు పాల్గొన్నారు.

# అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనవద్దు

**19న నగరానికి 'రేరా' బృందం రాక**

**రియల్టర్లపై ప్లాట్ల బాధితులు ఫిర్యాదు చేసే అవకాశం**

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగర ప్రజలు అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని, సంబంధిత అనుమతులు, మౌలిక సదుపాయాలు అన్నింటినీ పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. వసతులు లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయడం వల్ల భవిష్యత్తులో మౌలిక సదుపాయాల కల్పన కష్టతరమవుతుందని పేర్కొన్నారు. గురువారం ఆయన 28వ వార్డులోని 44వ జాతీయ రహదారి పక్కనున్న లక్ష్మి నివాసం, కల్పవృక్షం వెంచర్లను పరిశీలించారు. డిస్పోజల్ డ్రెయిన్ సమస్య పరిష్కారానికి అవసరమైన మార్గాన్ని సూచించి, వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులనుఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలు వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసే ముందు నగరపాలక సంస్థతో పాటు రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రేరా) అనుమతులు తప్పనిసరిగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. తక్కువ ధరకు వస్తున్నాయనే ప్రచారాన్ని నమ్మి అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు. అటువంటి లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో అధిక మొత్తంలో అభివృద్ధి రుసుములు, ఇతర పన్నులు చెల్లించాల్సి రావడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కూడా కష్టతరమవుతుందని తెలిపారు.అదేవిధంగా ఈ నెల 19న రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రేరా) బృందం నగరానికి రానుందని తెలిపారు. రేరా అనుమతి పొందినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న రియల్టర్లపై ప్లాట్ల బాధితులు ఫిర్యాదులు చేసేందుకు ఇది ఒక సువర్ణావకాశమని పేర్కొన్నారు.కాగా, అంతకన్నాముందు గాంధీనగర్, చెన్నమ్మ సర్కిల్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించి, వక్కెర వాగులో ఇటీవల చేపట్టిన స్వచ్ఛతను పరిశీలించారు.

కార్యక్రమంలో డీఈఈ పవన్ కుమార్ రెడ్డి, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎంజల్ ప్రణీత తదితరులు పాల్గొన్నారు.




# బీసీ గురుకులంలో జయశంకర్ జయంతి వేడుకలు

**నివాళులర్పించిన ప్రిన్సిపాల్ బొల్లా స్రవంతి**



**పఠాన్ చెరు,ఆగస్టు 6** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి, సందర్భంగా బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల,కళాశాలలో గురుకుల ప్రిన్సిపాల్ బొల్లా స్రవంతి,ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్, జీవితాంతం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. తెలంగాణ ప్రజల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించడంలో, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్ర తెలుసుకొని వారి అడుగు జాడల్లో నడవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ రేఖ లక్ష్మి, అనిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్లలో లబ్ధిదారులు వెంటనే చేరాలి





**అన్ని సౌకర్యాలు కల్పించాం**

**భూమా అఖిలప్రియ ఎమ్మెల్యే--**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 6 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని టిడ్కో గృహాల నిర్మాణాలు, మౌలిక వసతులు, లబ్ధిదారులకు ఇళ్ల అప్పగింత ప్రక్రియపై గురువారం టిడ్కో ఎండీ బి. సునీల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. టిడ్కో కాలనీలో నిర్మించిన గృహాలను సందర్శించి, రహదారులు, తాగునీటి సరఫరా, విద్యుత్, వీధి దీపాలు, పారిశుధ్యం, మురుగు నీటి పారుదల, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. కాలనీలో అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా టిడ్కో ఎండీ బి. సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మిగిలిన చిన్నచిన్న పనులను సత్వరమే పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను త్వరితగతిన అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అనంతరం నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో టిడ్కో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, టిడ్కో గృహాల్లో అన్ని మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అర్హులైన లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా తమ ఇళ్లలో చేరాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పేదలకు శాశ్వత గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఈ గృహాలను నిర్మించిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇళ్లలో నివాసం ప్రారంభించే లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాల విషయంలో ఎలాంటి లోటు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మిగిలిన పనులను కూడా నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రతి అర్హ కుటుంబానికి గృహాన్ని అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ మర్రియన్న, ఎస్ఈ ఆదినారాయణ, టిడ్కో ప్రాజెక్టు అధికారి గుప్తా, మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న, మున్సిపల్ ఇంజనీర్ నాగభూషణం రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ కె. కళ్యాణి బాయి, డీఈలు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు విక్రమ్, శభరిష్ తదితర అధికారులు పాల్గొన్నారు.





# ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు పోరాటం చేస్తాం సిపిఐ




**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) జాతీయ సమితి పిలుపు మేరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను, బిజెపి, కూటమి ప్రభుత్వం విస్మరించిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయ్యాలని, నేటి నుండి ఆగస్టు 15 వరకు పట్టణంలో ని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని పాదయాత్ర చేపట్టడం జరిగింది. పట్టణంలోని ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలపైన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైప్ లైన్లు, వీధిలైట్లు కల్పించాలని, అదేవిధంగా నియోజకవర్గం కేంద్ర మైన కోడుమూరు పట్టణంలో విద్యార్థులకు డిగ్రీ కాలేజీ,రైతులు తమ పంటలను అమ్ముకోవడానికి మార్కెట్ యార్డ్ ను, ప్రజలని పట్టి పీడిస్తున్న త్రాగునీటి సమస్యకు గాజులదిన్నె ప్రాజెక్టు నుండి పైపులైన్ ద్వారా త్రాగునీటి ని, అందించాలని, ఇంద్రజిత్ గుప్తానగర్ కాలనీ వాసులకు పట్టాలు మంజూరు చెయ్యాలని కోరుతూ కోడుమూరు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పాదయాత్రలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులురాజు, శేషుకుమార్,శివశంకర్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈశ్వరయ్య ఆచారి, రామాంజనేయులు, గొల్ల రంగడు, ఢిల్లీ వెంకటేశ్వర్లు, ఏఐవైయఫ్ నాయకులు శ్రీరామ్,విజయ్ యాదవ్, మహేష్ నాయిడు,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి చేనేత కార్మిక సంఘం నాయకులు కృష్ణ,కళ్యాణ్,ఏపీ మహిళా సంఘం నాయకురాలు సులోచనమ్మ, బాలమ్మ, ఇంద్రజిత్ గుప్తానగర్ నాయకులు బోయ వెంకటేష్, వెంకటరాముడు,కృష్ణ, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాల నిర్మాణం వేగవంతం చేయాలి

**టిడ్కో గృహ నిర్మాణ సంస్థ ఎండి సునీల్ కుమార్ రెడ్డి**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగర శివార్లలోని జగన్నాథ గట్టుపై ఉన్న టిడ్కో గృహాల్లో చేపడుతున్న మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేసి, లబ్ధిదారులకు ఇళ్లను త్వరితగతిన అందజేసేలా చర్యలు చేపట్టాలని గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. గురువారం టిడ్కో గృహాలను సందర్శించిన ఆయన ప్రవేశ మార్గం, కూడలి అభివృద్ధి పనులను పరిశీలించి, వాటి పురోగతిపై అధికారులతో ఆరా తీశారు. అనంతరం టిడ్కో గృహాల్లో జరుగుతున్న పనులను పరిశీలించి, గృహాల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు.నిర్మాణ సంస్థ ప్రతినిధులు, కార్య నిర్వహణ ఇంజనీర్, ఉప కార్యనిర్వహణ ఇంజనీర్ తదితర అధికారులతో సమావేశమై మౌలిక సదుపాయాల పనులు, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన అదనపు సిబ్బందిని నియమించి పనులను వేగవంతం చేయాలని నిర్మాణ సంస్థకు సూచించారు. లబ్ధిదారులకు ఇళ్లను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అదేవిధంగా నగరస్థాయి సాంకేతిక సమన్వయకర్తలతో సమావేశమై గృహరుణాల మంజూరు, నిరర్థక రుణ ఖాతాలు, వాపసులు, డిమాండ్ సర్వే తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. లక్ష్యాల సాధనకు నిరంతర పర్యవేక్షణ, సకాలంలో చర్యలు, సమర్థవంతమైన సమన్వయం అత్యంత అవసరమని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఈ ఆదినారయణ, ఈఈ రవి కుమార్ గుప్తా, సిఎల్‌టిసిలు పెంచలయ్య, మధు సూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమకు శ్రీశైలం రిజర్వాయర్ నుండి కృష్ణా జలాల విడుదలపై సానుకూల నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

**రాయలసీమ సాగునీటి సాధన సమితి**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 6 ( నంది పత్రిక )** నంద్యాలలోని రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గత వారం రోజులుగా రాయలసీమలో నెలకొన్న తీవ్రమైన తాగునీటి, సాగునీటి సంక్షోభంపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ సమితి విస్తృత ఉద్యమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించడంతో పాటు నంద్యాల, కర్నూలు జిల్లాల్లో రైతులు, ప్రజా సంఘాలతో కలిసి జలవనరుల శాఖ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.

తీవ్ర కరువు పరిస్థితుల్లో రాయలసీమ ప్రజలు తాగునీటి కోసం, రైతులు ఆరుతడి పంటలను కాపాడుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, ఈ అత్యవసర సమస్యలపై రాజకీయ పార్టీలు ఆశించిన స్థాయిలో స్పందించకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ చట్టబద్ధమైన జలహక్కులు రాజకీయాలకు అతీతమైన ప్రజా హక్కులని, వాటి సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలు సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి చేపట్టిన ప్రజా ఉద్యమానికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, మల్యాల ఎత్తిపోతల పథకం ద్వారా రాయలసీమ ప్రాజెక్టులకు నీటి విడుదల ప్రారంభించడం హర్షణీయమైన పరిణామమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి రాయలసీమ ప్రజానీకం, రైతాంగం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ నియమావళిని కచ్చితంగా అమలు చేస్తూ, రాయలసీమకు చట్టబద్ధంగా కేటాయించిన జలహక్కులకు ఎలాంటి భంగం కలగకుండా నీటి విడుదలను నిరంతరం కొనసాగించాలని కోరారు. అలాగే పోతిరెడ్డిపాడు వ్యవస్థ, హంద్రీనీవా ప్రాజెక్టులో సంపూర్తిగా ఉన్న నిర్మాణాలు, గుండ్రేవుల రిజర్వాయర్ వంటి కీలక మౌలిక సదుపాయాలను అత్యంత ప్రాధాన్యంతో పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రజా చైతన్య కార్యక్రమంలో భాగస్వాములైన వివిధ ప్రజాసంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, సాగునీటి సాధన సమితి సభ్యులు, ఉద్యమానికి అండగా నిలిచిన ప్రజలు, అలాగే రాయలసీమ జల సమస్యలను సమాజం ముందుకు తీసుకువచ్చిన మీడియా ప్రతినిధులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాయలసీమ జలహక్కుల పరిరక్షణ కోసం సమితి ఉద్యమం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, పట్నం రాముడు, జానోజాగో మహబూబ్ భాష,బిజ్జల కృష్ణమోహన్ రెడ్డి, న్యాయవాది అసదుల్లా, నిట్టూరు సుధాకర్ రావు పాల్గొన్నారు.



# ఏపీ మోడల్ స్కూల్‌లో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ తనిఖీలు

**వెలుగోడు ఆగస్టు 06 నంది పత్రిక:** వెలుగోడు లోని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్‌ను డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దానాల రవికాంత్ బాబు, చుట్ల కాసన్న మరియు మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మం నాయక్ గురువారం ఆకస్మికంగా సందర్శించి విస్తృత తనిఖీలు చేపట్టారు.ఈ సందర్శనలో భాగంగా పాఠశాలలో జరుగుతున్న 'పీఎం శ్రీ' అభివృద్ధి పనులను, మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్ వసతులను మరియు కిచెన్ గార్డెన్‌ను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పీఎం శ్రీ నిధులతో చేపడుతున్న పనుల నాణ్యతపై కమిటీ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన విభాగాన్ని పరిశీలించి, విద్యార్థులకు రుచికరమైన, శుభ్రమైన ఆహారాన్ని అందించాలని కార్మికులకు పలు సూచనలు చేశారు.ముఖ్యంగా పాఠశాలలో ఎంతో ఆకర్షణీయంగా, క్రమశిక్షణతో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్‌ను చూసి అధికారులు ప్రిన్సిపల్‌ను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కిచెన్ గార్డెన్ నిర్వహణ చాలా చక్కగా ఉందంటూ కమిటీ సభ్యులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నళిని, ఉపాధ్యాయులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.




# 2 ఏళ్ళ నమ్మకం బి సంక్షేమం బిఅభివృద్ధి పై ఇంటింటికి తెలుగు దేశం.

**బేతంచెర్ల ఆగస్టు 6 ( నందిపత్రిక ).** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "2 ఏళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం 11వ రోజు బేతంచర్ల పట్టణంలోని 13వ వార్డు దుర్గపేట ప్రాంతంలో ప్రజల విశేష ఆదరణ మధ్య ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో డోన్ మాజీ ఎమ్మెల్యే గౌరవనీయులు కోట్ల సుజాతమ్మ ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు, అవసరాలను స్వయంగా తెలుసుకున్నారు. అలాగే గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ప్రజలు తమకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ తెలుగుదేశం పార్టీపై తమ విశ్వాసాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కోడుమూరులో డీఎస్సీ రిలే దీక్షలకు శ్రీకారం

## దీక్ష చేస్తున్నటువంటి వారికి మద్దతు తెలిపిన కోడుమూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఆదిములపు సతీష్



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కోడుమూరు నియోజకవర్గంలో యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు ఎంకే వెంకటేష్, కోడుమూరు మండలం యూత్ వింగ్ అధ్యక్షులు సాయి ముఖేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీఎస్సీ రిలే దీక్షలను వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీఎస్సీ నియామకాలలో జరిగినట్లు ఆరోపణలు ఉన్న అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలని, పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే డీఎస్సీ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు మండలం జడ్పిటిసి రఘునాథ్ రెడ్డి, కర్నూలు మండల వైస్ ఎంపీపీ నెహమియా, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కోడుమూరు మండల కన్వీనర్ రమేష్ నాయుడు, కర్నూలు మండల కన్వీనర్ మోహన్ బాబు, కోడుమూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బొజ్జన్న, ఎంపీటీసీ సుంకన్న, కోడుమూరు ఎస్సీ సెల్ అధ్యక్షులు సురేష్, అనుగొండ గ్రామ అధ్యక్షులు సూర్యనారాయణ, మాజీ ఎంపిటిసి లింగన్న, లద్దగిరి గ్రామ అధ్యక్షులు బందే నవాజ్, మల్లికార్జున్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, కర్నూలు మండల ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు వెంకటేష్, కోడుమూరు మండల రైతు విభాగం అధ్యక్షులు పెద్ద వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, బూత్ కమిటీ జిల్లా నాయకులు రమేష్, పరమేష్, ఏకాంబరం, మాజీ వార్డ్ నెంబర్ విష్ణుదాస్, కైలాస్, శివశంకర్, శివ, కోడుమూరు సోషల్ మీడియా అధ్యక్షులు మద్దిలేటి, కర్నూలు మండల నాయకులు మద్దిలేటి, రామరాజు, గొందిపల్లి యూత్ వింగ్ అధ్యక్షులు గౌస్, బి తాండ్రపాడు సచివాలయం 2 అధ్యక్షులు సలీం భాష, రాజగోపాల్, రాముడు,యూత్ వింగ్ అధ్యక్షులు సాదిక్, యూత్ వింగ్ నాయకులు, స్టూడెంట్ వింగ్ నాయకులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గుంతకంధ్యాలలో 'ఇంటింటికీ తెలుగుదేశం'..

## క్రీడాకారులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

**వెలుగోడు, ఆగస్టు 6 (నంది పత్రిక):** శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధి, క్రీడాకారుల ప్రోత్సాహమే ప్రభుత్వ లక్ష్యమని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. వెలుగోడు మండలం గుంతకంధ్యాల గ్రామంలో నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలో ఇంటింటికీ




తిరుగుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే విద్యార్థులతో ముచ్చటించి, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చి శ్రీశైలం నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గ క్రీడాకారులకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఇటీవల ఆత్మకూరులోని ఎన్టీఆర్ కేవీకే స్టేడియంలో నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్ నియోజకవర్గ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. రేపు నంద్యాలలో జరగనున్న జిల్లాస్థాయి పోటీల్లో క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి శ్రీశైలం నియోజకవర్గానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్టేడియంలో క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణ అందిస్తూ మంచి ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్న స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నాను ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలను సమానంగా అభ్యసించి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకంద్యాల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు జూనియర్ కళాశాల అధ్యాపకులు అబ్దుల్ జబ్బార్, బాక్సింగ్ కోచ్ ఉపేంద్ర, కబడ్డీ కోచ్ సతీష్, వాలీబాల్ కోచ్ వినోద్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

# రెండేళ్ల నమ్మకం- సంక్షేమం అభివృద్ధి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**కర్నూల్ సిటీ నంది పత్రిక** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న "రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా కర్నూలు రూరల్ మండలం దిగువపాడు గ్రామంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సూపర్ సిక్స్ హామీలు, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా, దీపం పథకం, స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, ఉపాధి కల్పన కోసం నిర్వహిస్తున్న జాబ్ మేళాలు వంటి పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను వివరించారు. గత ప్రభుత్వం ఎక్కడా కొత్తగా ఒక్క రోడ్డు కూడా వేయలేదన్నారు. ఒక్క ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు, ఒక్క పరిశ్రమ తేలేదన్నారు. రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సంక్షేమానికి 1.49 లక్షల కోట్లు వ్యయం చేశామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకి 1.34 లక్షల కోట్లు వ్యయం చేశామన్నారు. అనంతరం గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకొని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల కన్వీనర్ బుర్ర వెంకటేష్ నాయుడు, కర్నూలు జిల్లా టీడీపీ మహిళా జనరల్ సెక్రటరీ పద్మ,జయన్న,స్థానిక టీడీపీ నాయకులు మధు సుధన్ రెడ్డి, చంద్ర రెడ్డి, హరి వర్ధన్ రెడ్డి,సలాం, లక్ష్మి రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి కూటమి నాయకులు బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జి లు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాలన మార్పు కోసం జరిగే పాదయాత్రలు జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య

**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నేటి నుండి 15వ తారీకు వరకు జరిగే పాదయాత్రలో భాగంగా నేడు కర్నూలు నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో నగరంలోని 19 వ వార్డు గణేష్ నగర్ టు నందు పాదయాత్ర ప్రారంభమైనది ఈ కార్యక్రమానికి సిపిఐ కర్నూల్ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా ఈ పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించడానికి విచ్చేసిన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు అనంతరం గిడ్డయ్య వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నేడు భారతదేశ ఒక కీలకమైన మలుపులో నిలిచి ఉంది నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో కి వచ్చి దశాబ్ద కాలం అయిన క్రమంలో ఆందోళన నిరాశ మరియు పెరుగుతున్న కష్టాలకు దారితీసింది ఎన్నికల సందర్భంగా బిజెపి అభివృద్ధి ఉపాధి సంక్షేమం సుపరిపాలన మరియు మెరుగైన భవిష్యత్తును అందిస్తామని వాగ్దానం చేసింది కానీ దానికి బదులుగా దేశంలో నేడు పెరుగుతున్న నిరుద్యోగం భరించలేని ద్రోయోల్బణం ధరల పెరుగుదల విస్తరిస్తున్న అసమానతలు బలహీనపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుచించుకుపోతున్న ప్రజాస్వామ్యం మరియు పెరుగుతున్న సామాజిక ఉద్రిక్తలను ఎదురుకొంటుంది అయినప్పటికీ మోడీ ప్రభుత్వం నుండి ఈ ప్రశ్నలకు సమాధానాలు కోరినప్పుడల్లా ఈ చర్చను ఇతర అంశాల వైపు మళ్ళిస్తున్నారని దానికి వంత పాడుతూ రాష్ట్రంలోని అధికారపక్షం మోడీ తానా అంటే చంద్రబాబు తందానా అంటున్నాడు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారం రాక మునుపు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాడు వచ్చిన నాటినుండి నేటి వరకు రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీలలో ఏ ఒక్కటి కూడా సంతృప్తికరంగా అమలు చేయలేదు కర్నూలు నగరం మొట్టమొదటి ఆంధ్రప్రదేశ్ రాజధాని నేటికీ నగరం అభివృద్ధికి నోచుకోకపోవడం చాలా దారుణం చిన్న చిన్న మున్సిపల్ కార్పొరేషన్ లో మున్సిపాలిటీలు అభివృద్ధి చెందినయి కానీ కర్నూల్ నగరం మాత్రం అభివృద్ధి చెందడం లేదు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నది ట్రాఫిక్ సమస్యతో ప్రజలు నగరంలో ఇబ్బందులు పడుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి పాలకులు ఏమాత్రం ఆ వైపున ఆలోచన చేయడం లేదు కర్నూలు నగరం చివర ప్రాంతాలకు ఎండాకాలం వచ్చిందంటే మూడు రోజులకు నాలుగు రోజులకు మంచి నీళ్లు వదిలే పరిస్థితి ఉన్నది ఇది శాశ్వత పరిష్కారం చేసి నగర ప్రజలకు ప్రతిరోజు మంచినీళ్లు ఇవ్వాలని అనేక రోజులుగా డిమాండ్ ఉన్నప్పటికీ ఈ డిమాండ్ పరిష్కారం కావాలి అంటే రెండవ సమ్మర్ స్టోరీ ట్యాంక్ నిర్మాణమే ఏకైక మార్గమని ఆ వైపున పాలకుల దగ్గర ఎలాంటి ప్రణాళిక లేకపోవడం చాలా దారుణం ఇలా అనేక సమస్యలతో నగర ప్రజలు ఇబ్బందులు పడుతున్న పాలకులకు పట్టడం లేదు కావున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు



ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

ఎస్ మునెప్ప సిపిఐ మాజీ నాయకురాలు

సి ప్రమీలమ్మ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ మనోహర్ మాణిక్యం అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి

కే శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నగర కార్యదర్శిలు

పి శ్రావణిరెడ్డి భారతి నగర సహాయ కార్యదర్శులు

సి మహేష్ డి శ్రీనివాసరావు ఎఐటియుసి నగర అధ్యక్ష కార్యదర్శులు జి చంద్రశేఖర్

బి వెంకటేష్ నగర కార్యవర్గ సభ్యులు భద్ర కుమార్ నాగరాజు ఈశ్వర్ కిట్టు నల్లన్న అన్వర్ బీసన్న అశోకు కల్లూరు మండల రైతు సంఘం నాయకులు రాముడు ఇన్సాప్ నాయకులు దొడ్డి పాడు భాష కరీమున్ని మహిళా నాయకులు సుధా దేవి పావని సుశీలమ్మ సులోచనమ్మ వెంకటేశ్వరమ్మ ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి శ్రీను సుంకన్న బద్రి మల్లీ కరుణాకర్ వారి బృందం పాల్గొన్నారు మరియు మహిళలు పురుషులు అధిక సంఖ్యలో ఈ పాదయాత్రలో పాల్గొన్నారు .

# అపాయకరమైన జబ్బు...సొంత డబ్బులు పెట్టి ఓ చిన్నారి ప్రాణాలు కాపాడిన నంద్యాల వైద్యులు



**చిన్నారి పేదరికానికి చలించి...కనిపించే దేవుళ్ళుగా నిరూపించుకున్న నంద్యాల వైద్యులు.**

**చిన్నారి ఆపరేషన్ కు సహకరించిన శాంతిరామ్ ఆసుపత్రి యజమాని రఘురామ్ కు కృతజ్ఞతలు.**

**10 లక్షల మందిలో ఒకరికి వచ్చే అపాకరమైన బుడ్డెరి సిండ్రోమ్ అనే జబ్బు ...ఆ చిన్నారికి వచ్చింది.**

**డాక్టర్ విజయ్ బాబు 1.50 లక్షలు...15 మంది వైద్యులు 1.50 లక్షలు ఆపరేషన్ కు అందించారు.**

**ఆపరేషన్ సక్సెస్...చిన్నారి కి మరో జన్మ ప్రసాదించిన వైద్యులు.**

**దేవుళ్ళలా నా బిడ్డ ప్రాణాలు కాపాడారు..మీ ఋణం తీర్చుకోలేను.**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 6 ( నంది పత్రిక )** సమాజంలో డబ్బే ప్రధానం కాదు,మానవత్వం,ప్రేమ,విలువలు ఉన్నాయని నంద్యాల వైద్యులు నిరూపించారు. ప్రవేటు ఆసుపత్రులకు వెళ్లాలంటేనే ఫీజులు,టెస్టులు తో రోగి జోబులు గుల్ల చేస్తారని అనుకోవడం వాస్తవమే. వైద్యుల్లో కూడా పేదవారికి సహాయం చేసి ఓ చిన్నారి నిండు ప్రాణాన్ని కాపాడిన సంఘటన నంద్యాలలో చోటుచేసుకుంది. పేద కుటుంబంలో పుట్టి చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయినా ఆ చిన్నారి కి తల్లి సర్వస్వం అయ్యి రెక్కల కష్టంతో కుటుంబాన్ని సాగదీస్తున్నారు. ఆ కుటుంబంపై విధి చిన్న చూపు చూసింది. ప్రపంచంలోనే 10 లక్షల ప్రజల్లో ఎవరో ఒకరికి వచ్చే అపాయకరమైన జబ్బు ఆ చిన్నారికి వచ్చింది. కడుపు ఉబ్బడం,కాళ్లు ఉబ్బడంతో నరకయాతన అనుభవించింది. నంద్యాల వైద్యులు మానవతా దృక్పథం,పెద్ద మనసుతో సొంత డబ్బులు 3 లక్షలు ఖర్చు పెట్టీ చిన్నారికి ఆపరేషన్ చేసి అందరితో సేహబాష్ అనిపించుకున్నారు. వివరాల్లోకి వెళితే ఉయ్యాలవాడ మండలం తొడుములదిన్నె గ్రామానికి చెందిన రేఖ అనే చిన్నారికి అపాయకరమైన వ్యాధి సోకింది. పేదరికం ఒక వైపు,ఇంటి పెద్ద లేకపోవడం,అందుకునే వారు లేక తల్లి,కూతురు లోలోన మదన పడేవారు. రోజు,రోజుకు కడుపు ఉబ్బడం,కాళ్ళు ఉబ్బడం తో నంద్యాలలో శ్రీకరి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలోని వైద్యులు విజయ్ బాబు వద్దకు వచ్చారు. వైద్యులు వారి వివరాలు తెలుసుకొని కొన్ని పరీక్షలు నిర్వహించి రెండు లీటర్ల నీళ్ళు తీసి పరీక్షలు చేశారు. పరీక్షల్లో అరుదైన,అపాయకరమైన జబ్బుగా గుర్తించారు. చిన్నారికి డిప్స్ అనే ఆపరేషన్ చేయాలని చిన్నారి తల్లికి వైద్యులు చెప్పారు. ప్రభుత్వ పథకం ఆరోగ్య శ్రీ కిందా వర్తిచదు అని ,విచారించిగా తిరుపతి లాంటి సిమ్స్ హాస్పెటల్ వెళ్ళమని చెప్పుకొచ్చారు. కానీ మాకు బతకడానికి కష్టంగా ఉందని,అసలే పేద వారము పదో,పరకో ఖర్చు పెట్టుకుంటాం కానీ లక్షలు ఖర్చుపెట్టుకొనే స్తోమత లేదని ఆ తల్లి కళ్ళ నిండా నీళ్లూ పెట్టుకొని దేవుడి మీద భారం వేసి ఇంటికి పోతాము అని వైద్యులు విజయ్ బాబుతో అన్నారు.

డాక్టర్ విజయ్ బాబు కళ్ళ ముందే చిన్నారి నిండు ప్రాణం పోతుందని ఒక్క నిమిషం చలించి మీరు ఎక్కడికి వెళ్ళవద్దు నా ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చారు. కర్నూలు లోని కొన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో విచారించిన 5 నుంచి 6 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు. చివరి ప్రయత్నంగా నంద్యాల శాంతిరామ్ ఆసుపత్రి సూపరిండెంట్ మధుసూదన్ రెడ్డి తో మాట్లాడి విషయాన్ని ఆయనకు చేరవేశారు. వెంటనే ఆయన స్పందించి మా ఆసుపత్రిలో కొత్తగా వచ్చిన వైద్యులు నవీన్ ఆపరేషన్ చేస్తారని ఆయనతో మాట్లాడమని విజయ్ బాబుకు సూచించారు. విషయం చెప్పడంతో చిన్నారిని పరీక్షించి ఆపరేషన్ కు అవసరమయ్యే స్టంట్ ఖర్చు దాదాపు 3 లక్షలు వస్తుందని చెప్పారు. విజయ్ బాబు వెంటనే ఆసుపత్రి నిర్వాహకులు మిద్దె రఘురాం తో మాట్లాడటంతో బెడ్,డాక్టర్ ఖర్చు లేకుండా చేస్తామని ఆయన సైతం పెద్ద మనసు చేసుకోవడంతో ఆశలు చిగురించాయి. విజయ్ బాబు వెంటనే వైద్యులకు సంబంధించిన గ్రూపులో విషయాన్ని చేరవేశారు. గ్రూపులో చూసిన నంద్యాలలో ని వైద్యులు వసుధా రాణి,కౌశిక్ కుమార్,కోటి శ్రీనివాసులు ,మహమ్మద్,శ్రీధర్ రెడ్డి , వరదరాజు , జగన్ మోహన్ రెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి, అర్.వి.శ్రీకాంత్ రెడ్డి,నాగ సుమంత్ రెడ్డి,ప్రమోద్ రెడ్డి,నాగ రేఖ,సునీల్ కుమార్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,మల్లికార్జున రెడ్డి,, తలా 10 వేలు సహాయం చేయగ మొత్తం అందరూ కలిసి 1.50 లక్షలు ఇస్తామని చెప్పడంతో మిగతా 1.50 లక్షలు డాక్టర్ విజయ్ బాబు ఒక్కరే ఇవ్వడంతో మొత్తం మూడు లక్షలు వైద్యులు అందరూ మానవతా దృక్పథంతో చెయ్యి ,చెయ్యి కలిపి ఓ చిన్నారి ప్రాణాలు కాపాడారు. దేవుడి ఆశీర్వాదాలు,దేవుడిలాంటి వైద్యులు,శాంతిరామ్ ఆసుపత్రి యాజమాన్యం,వైద్యుల సహాయ సహకారాలతో చిన్నారి ఆపరేషన్ సక్సెస్ అయింది. శాంతిరామ్ ఆసుపత్రిలో చిన్నారికి,తల్లికి ఏ లోటు రాకుండా రఘురాం దగ్గరుండి అన్ని సౌకర్యాలు కల్పించడంతో ఈ నెల 5 న ఆసుపత్రి నుంచి చిన్నారి డిచార్జ్ అయింది. డాక్టర్ విజయ్ బాబు కాసేపు ఆలోచన,వైద్యుల సహాయం ఓ చిన్నారికి పునర్జన్మను అందించిన వారందరికీ సెల్యూట్ కొట్టాల్సిందే.



# సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ నంబర్ 1: పీఎంవో సమీక్షలో వెల్లడి

సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) 'ప్రగతి' సమీక్షలో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన మూల్యాంకనంలో ఈ విషయం వెల్లడైంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దేశంలోని అన్ని రాష్ట్రాల సైబర్ సెక్యూరిటీ బ్యూరోల పనితీరును తొమ్మిది కీలక పారామితుల ఆధారంగా విశ్లేషించి ఈ ర్యాంకును ఖరారు చేసింది. స్టేట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఎా4జ) ఏర్పాటు, ఇ-జీరో ఎఫ్ఐఆర్ అమలు, గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మాడ్యూల్ (+=వీ), బాధితులకు తిరిగి నగదు ఇప్పించేందుకు మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ (వీ=వీ) వినియోగం, సహ్యోగ్-సమన్వయ పోర్టళ్ల వాడకం, సైబర్ క్రైమ్ హాట్‌స్పాట్‌ల పర్యవేక్షణ, సామర్థ్య పెంపుదల వంటి కార్యక్రమాల్లో కనబరిచిన అత్యుత్తమ పనితీరు ఆధారంగా తెలంగాణ ఈ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది.

దేశంలోనే తొలిసారిగా ఎా4జ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ పరిధిలోని కేంద్ర వేదికలను అత్యంత సమర్థవంతంగా వినియోగించుకుంటున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (౧+జూదీ) ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. ప్రజలు ఎలాంటి సైబర్ మోసానికి గురైనా వెంటనే 1930 నంబర్‌కు డయల్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని టీజీసీఎస్‌బీ సూచించింది. ఫిర్యాదుల పరిష్కారం, నష్టపోయిన డబ్బును తిరిగి పొందడంలో బాధితులకు సహాయం చేసేందుకు ప్రత్యేకంగా 87126 65600 అనే హెల్ప్‌లైన్ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, సైబర్ బాధితులకు వేగంగా అండగా నిలవడం వంటి నిరంతర చర్యలే తెలంగాణకు ఈ ఘనతను సాధించిపెట్టాయి.

# ప్రజల్లో సానుకూల భావన పెంపొందించాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కార్పొరేషన్ యంత్రాంగానికి అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన**

**విభాగాలు, అధికారుల మధ్య సమన్వయం కీలకం**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరపాలక సంస్థ ప్రజలకు అందిస్తున్న సేవలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులు, ఉద్యోగులకు సమగ్ర అవగాహన ఉండాలని, వాటిని ప్రజలకు సమర్థవంతంగా వివరించి సంస్థపై సానుకూల భావన పెంపొందేలా కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. గురువారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో విభాగాధిపతులు, అధికారులు, సిబ్బందికి నగరపాలక సంస్థ చేపడుతున్న అభివృద్ధి పనులు, వివిధ కార్యక్రమాల పురోగతిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మునుపెన్నడూ లేని విధంగా ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఆదాయం పెంపుతో పాటు అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించడం, కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేయడం, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన పనిముట్లు, రక్షణ పరికరాలను పూర్తిస్థాయిలో అందించామన్నారు. ద్రవ, ఘన వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని, దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తను బయో మైనింగ్ ద్వారా తొలగిస్తున్నామని, ఆ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఎన్‌క్యాప్ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని, బళ్లారి చౌరస్తా బైపాస్ పనులను వేగంగా పూర్తి చేశామని తెలిపారు. అలాగే పాత కల్లూరులో వక్కరవాగు సమీపం నుంచి మహావీర్ కాలనీ వరకు రహదారి అనుసంధానం, కిడ్స్ వరల్డ్ నుంచి కల్లూరు దర్వాజా వరకు రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఆప్కాస్ ఉద్యోగులకు ప్రమాదాలు సంభవించిన సందర్భంలో వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఉద్యోగుల వేతన ఖాతాలను యాక్సిస్ బ్యాంకుకు మార్చినట్లు వెల్లడించారు. విభాగాల మధ్య, అధికారుల మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలని, ప్రజలు ఏదైనా అంశంపై సమాచారం కోరినప్పుడు "తెలియదు", "మా పరిధిలో లేదు" అనే సమాధానాలు ఇవ్వకుండా, సంబంధిత సమాచారాన్ని అందించేలా వ్యవహరించాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎగ్జామినర్ సుబ్రహ్మణ్యం, అకౌంట్స్ ఆఫీసర్ రఘునందన్, ఏసీపీలు నాగరాజు, ఎస్. షబ్నం శాస్త్రి, మేనేజర్ జునైద్, ఆర్వోలు వాజిద్, క్రిస్టోఫర్, మంజూర్ బాషా, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# నోటు పుస్తకాలను పంపిణీ చేసిన హరిత ఫౌండేషన్




**కాశినాయన, ఆగస్ట్ 6(నంది పత్రిక ):** కడప జిల్లా ,కాశి నాయన మండలంలోని రెడ్డి కొట్టాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హరిత ఫౌండేషన్ సహకారంతో గురువారం హెచ్ఎం వాకా చంద్రశేఖర్ , పిఎస్ హెచ్ఎం ఖదీర్ భాష ఆధ్వర్యంలో ఒకటి నుండి ఐదు తరగతుల 80 మంది విద్యార్థులకు 300 నోటు పుస్తకాలను మై వాయిస్ జిల్లా కోఆర్డినేటర్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బండి పరిమళ జ్యోతి నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ , ఖదీర్ భాష ,వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ అమెరికాలో నివాసం ఉంటున్న హరిత ఫౌండేషన్ ఫౌండర్ మరియు చైర్మన్ అయినటువంటి డాక్టర్ ఫణి రాజకుమార్ పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈరోజు రెడ్డి కొట్టాల పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల ను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. పేద విద్యార్థుల చదువు కోసం పరితపించే ఫణి రాజకుమార్ లాంటి వ్యక్తులు సమాజంలో అరుదుగా ఉంటారంటూ కొనియాడారు. పరిమళ జ్యోతి మాట్లాడుతూ డాక్టర్ ఫణి రాజకుమార్ స్థాపించిన హరిత ఫౌండేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాలలో పేద విద్యార్థుల విజ్ఞానాభివృద్ధి కోసం పలు సేవా కార్యక్రమాలయిన మై వాయిస్, ఉయ్ లవ్ రీడింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్, హెల్త్ ప్రోగ్రామ్స్, యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రామ్స్ ,రోబోటిక్స్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. లేవండి, మేల్కొనండి మీ లక్ష్యాన్ని చేరేవరకు ఆగకండి అని స్వామి వివేకానంద చెప్పిన విషయాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, వెంకటసుబ్బయ్య, భాష, దేవరాజు, సావిత్రి, శ్రీలత ,విజయలక్ష్మి, మహేష్, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలులో ప్రభుత్వం విఫలం

## రాయలసీమ, కర్నూలుపై వివక్షకు ముగింపు పలకాలి: రౌండ్ టేబుల్ సమావేశం






**రాజ్యాంగ విలువల పరిరక్షణకు**

**సమగ్ర కార్యాచరణ చేపట్టాలి**

**ఆంధ్రప్రదేశ్ సోషల్ జస్టిస్**

**పాలసీ2035'ను తక్షణమే**

**రూపొందించాలి**

**సామాజిక న్యాయం అమలులో**

**ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలి**

**రాయలసీమ, కర్నూలుకు ప్రత్యేక**

**అభివృద్ధి కార్యాచరణ అవసరం"**

**మాజీ ఐఐఎస్ అధికారి జేబి రావు**

**కర్నూలు సిటీ నందిపత్రిక** సామాజిక న్యాయం అమలులో ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపాలనీ రాయలసీమ, కర్నూలుకు ప్రత్యేక అభివృద్ధి కార్యాచరణ అవసరం అని ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ మాజీ అధికారి జేబి రావు అభిప్రాయపడ్డారు. గురువారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ నిర్వహణలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జిల్లా చైర్మన్ ల ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు అడ్వకేట్ బి క్రాంతి నాయుడు అధ్యక్షతన జరిగిన సామాజిక న్యాయం- ప్రజాస్వామ్య రాజ్యాంగ హక్కుల పరిరక్షణ పై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. సామాజిక న్యాయం ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ" రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలు, రాజ్యాంగ విలువల పరిరక్షణ, వెనుకబడిన వర్గాల సంక్షేమం, ప్రాంతీయ అసమానతలు, నిరుద్యోగం, ప్రభుత్వ విద్య, ఆరోగ్య రంగం, మహిళా సాధికారత, యువత భవిష్యత్తు, రాయలసీమ అభివృద్ధి వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు. సమావేశం రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగం, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలహీనత, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాల కొరత, సామాజిక న్యాయం అమలులో లోపాలు, వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాల లోటు, రాయలసీమపై కొనసాగుతున్న అభివృద్ధి నిర్లక్ష్యం మరియు కర్నూలు జిల్లాలో పరిశ్రమలు, ఉపాధి, సాగునీరు, మౌలిక వసతుల కొరతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే "ఆంధ్రప్రదేశ్ సామాజిక న్యాయ విధానం2035"ను రూపొందించి అమలు చేయాలని, ప్రతి జిల్లాకు సామాజిక న్యాయ సూచిక (సోషల్ జస్టిస్ ఇండెక్స్ ) ప్రవేశపెట్టాలని, రాయలసీమకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ప్రకటించాలని, కర్నూలు జిల్లాలో పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, నాణ్యమైన విద్యా సంస్థలు, వైద్య సేవలు, సాగునీటి ప్రాజెక్టులు, డిజిటల్ మౌలిక వసతులు మరియు ఉపాధి అవకాశాలను అత్యవసర ప్రాధాన్యంతో చేపట్టాలని సమావేశం డిమాండ్ చేసింది. అనంతరం డిసిసి అధ్యక్షులు క్రాంతి నాయుడు మాట్లాడుతూ సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలు, సమాన అవకాశాలు, ప్రాంతీయ సమతుల అభివృద్ధి ప్రతి ప్రభుత్వ విధానానికి మూల సూత్రాలుగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆమోదించిన సమగ్ర తీర్మానాన్ని భారత రాష్ట్రపతి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్, ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వివిధ శాఖల ప్రధాన కార్యదర్శులు, రాజ్యాంగ మరియు చట్టబద్ధ సంస్థలకు పంపించాలని నిర్ణయించారు. ప్రజలకు హామీలు ఇవ్వడం కాదు, రాజ్యాంగం కల్పించిన హక్కులను సమర్థవంతంగా అమలు చేయడమే ప్రభుత్వాల నిజమైన బాధ్యత. సామాజిక న్యాయం లేకుండా అభివృద్ధి అసంపూర్ణం" అని సమావేశం స్పష్టం చేసింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వం ఈ తీర్మానాలను అత్యంత ప్రాధాన్యంతో అమలు చేసి, ఆంధ్రప్రదేశ్‌లో సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు మరియు సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ ప్రారంభించాలని విజ్ఞప్తి చేసింది. సమావేశ ప్రారంభానికి ముందు చుండూరు సంఘటనకు నిరసనగా సభ్యులు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు, గౌరవ సలహాదారు కే వెంకటన్న, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్సి బజారన్న, ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ వై మారుతి రావు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత, ప్రజా సంఘాల నాయకులు నాగేశ్వరరావు యాదవ్, నాయకల్లు సోమ సుందరం, వాల్మీకి సంఘం అర్జున్, శేషపని, బీఎస్పీ అరుణ్ కుమార్, అనంతపురం జిల్లా నాయకులు జాకీర్ హుస్సేన్, విశ్రాంత అధికారి కృష్ణమూర్తి, తెలంగాణ దళిత సంఘం నాయకులు బాలరాజు, కురువ సంఘం శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ కళాకారుల సంఘం విజయ్, విజయభాస్కర్, కాంగ్రెస్ నాయకులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆకాశ వాణిలో చిన్నారి లోకం కార్యక్రమానికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు.



**బేతంచెర్ల ఆగస్టు 6 ( నందిపత్రిక ).** ఆకాశవాణి కర్నూలు కేంద్రం వారు ప్రతి మంగళవారం ప్రసారం చేసే టటువంటి చిన్నారి లోకశీ కార్యక్రమానికి, నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం గోరుమానుగ్రామ పరిధిలోగల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎన్నిక కావడం జరిగింది. ఈరోజు ఆకాశవాణి కర్నూలు కేంద్రానికి వెళ్లి చిన్నారులు వారి గళాన్ని వినిపించారు. చిన్నారి లోకం కదంబ కార్యక్రమాన్ని తెలుగు శాఖ తరపున డాక్టర్ గంగుల నాగరాజు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. విద్యార్థులు పదవ తరగతిలో చురుకుగా ఉంటూనే దేశభక్తి గేయాలను, పొడుపు కథలను, సామెతలను, ఏకాగ్రత, గొప్పదనం గురించి తెలిపే పద్యాలను, జానపద గేయాలను, భారత జాతీయ జెండా నిర్మాణం లోని కోణాలను, తెలుగు బిడ్డగా పింగళి వెంకయ్య ప్రపంచ స్థాయి ఖ్యాతిని పొందడానికి గల కారణాలను, నీతి పద్యాలను చక్కగా ఆలపించి భావ యుక్తంగా వ్యాఖ్యానం చేసే విధానం ఆకాశవాణి కర్నూలు కేంద్రం వారిని అబ్బురపరిచింది అనే విషయాన్ని ప్రిన్సిపల్ టి. మరియదాసు ఒక ప్రకటనలో తెలియజేశారు. చొరవతో అభినివేశంతో చిన్నారుల ప్రతిభను వెలికి తీయాలన్న కృతనిశ్చయంతో,తెలుగు ఉపాధ్యాయుడు అవధాని డాక్టర్ గంగుల నాగరాజు చేస్తున్న కృషిని కొనియాడారు. గంగుల నాగరాజు మాట్లాడుతూ చిన్నారుల ప్రతిభను వెలికి తీసేటువంటి ఇలాంటి కార్యక్రమాలు చేయడం తనకెంతో ఇష్టమని ఆనందాన్ని వ్యక్తీకరించాడు.

# 7న వరుణయాగ సహిత సహస్రఘటాభిషేకం ప్రారంభం

**శ్రీశైలం ఆగస్టు 05(నంది పత్రిక)** సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండి రాష్ట్రం సశ్యశ్యామలంగా ఉండాలనే సంకల్పంతో దేవస్థానం నిర్వహిస్తున్న వరుణయాగ సహిత సహస్రఘటాభిషేకం ప్రారంభవుతుందని (07.08.2026) ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 7వ తేదీ ఉదయం గణపతిపూజ, ఋత్విగ్వరణం, ఋష్యశృంగజపం, వారుణానువాక పారాయణలు, వరుణజపం, భాగవత, విరాటపర్వపారాయణలు, పంచాక్షరి జపం జరిపించబడుతాయన్నారు. కాగా ఈ కార్యక్రమములో దేవస్థానం అర్చకస్వాములు, వేదపండితులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి రానున్న సుమారు 36 మంది ఋత్వికులు కూడా ఆయా కార్యక్రమాలలో పాల్గోనున్నారని వారు తెలియజేశారు. అదేవిధంగా 8వ తేదీ నుంచి 11 వ తేదీ వరకు ప్రతీరోజు ఋష్యశృంగజపం, వారుణానువాక పారాయణలు, వరుణజపం, భాగవత, విరాటపర్వపారాయణలు, పంచాక్షరి జపం జరిపించబడుతాయన్నారు. అలాగే 9వ తేదీ విశేష కార్యక్రమాలలో భాగంగా ఉదయం యాగశాల ప్రవేశం, శివసంకల్పం, గణపతిపూజ, స్వస్తి పుణ్యాహావాచనం, చండీశ్వరపూజ, కంకణపూజ, కంకణధారణ, ఋత్విగ్వరణం, అఖండస్థాపన, రుద్ర,చండీ కలశస్థాపనలు, మండపారాధనలు, ఘటశుద్ధి, ఘటాలంకారములు, రుద్రపారాయణలు జరిపించడుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా సాయంత్రం అంకురారోపణ, అగ్నిప్రతిష్ఠాపన, రుద్రహోమం, ఉపాంగదేవ తాహవనాలు, జపాంగహవనాలు, ఏకాదశ రుద్ర ఋష్యశృంగ సహిత సహస్రఘటస్థాపన, కలశార్చనలు, రుద్రపారాయణలు జరిపించబడుతాయని తెలిపారు. కాగా 10వ తేదీ ఉదయం ఏకాదశ రుద్ర ఋష్యశృంగ సహిత సహస్రఘటార్చన, మహాన్యాసపారాయణలు, రుద్ర, కారక, శతానువాక పారాయణ, వేదపారయణలు, వారుణానువాక సహిత ఋష్యశృంగపారాయణ, రుద్రహోమం, చండీపారాయణ, శ్రీచక్రార్చన, నవావరణార్చన, విశేషకుంకుమార్చనలు జరిపించబడుతాయని పేర్కొన్నారు. ఉదయం గం.7.00లకు నదీపూజ, పుణ్యనదీజలాలతో పాతాళేశ్వరస్వామివారికి, నందీశ్వరస్వామి వారికి, అంకాళమ్మవారికి, బయలువీరభద్రస్వామి వారికి అభిషేకం జరిపించబడుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రధాన ఘటాలతో ఆలయ ప్రదక్షిణ, శ్రీ మల్లికార్జునస్వామివారికి పంచామృతాభిషేకం, ప్రధాన ఘటాభిషేకం, సహస్రఘటాభిషేకం నిర్వహించబడుతాయన్నారు. 11 వతేదీన పూర్ణాహుతి, కలశోద్వాసనతో వరుణయాగ సహిత సహస్రఘటాభిషేకం ముగించబడుతుందని తెలియజేశారు.





# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి భారీ మెజార్టీ విజయం సాధించడానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలి




**బిజెపి మండల సమావేశంలో కీలక నిర్ణయాలు.**

**సదాపురం మండల అధ్యక్షుడు ఉషారాజు**

**ఇంచార్జీ మధుసూదన శర్మ**

**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని నియోజకవర్గము సాదాపురం భారతీయ జనతా పార్టీ సర్వసభ్య సమావేశాన్ని మండగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని తిరుమల నగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి మినీ కల్యాణ మండపమునందు మండల అధ్యక్షులు ఉషారాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయాల నిర్మాణం కమిటీ అధ్యక్షులు శ్రీ విట్టా రమేష్ గారు, భారతీయ జనతా పార్టీ సాదాపురం మండల ఇంచార్జీ వెల్లాల మధుసూధనశర్మ గారు, పాల్గొనడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మధుసూదన శర్మ మాట్లాడుతూ సాదాపురం మండలములోని 22గ్రామాలలో మన బిజెపి పార్టీ చాలా పటిష్టంగా ఉందని రాబోయే సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి అంటే శక్తి కేంద్రాలను పటిష్టంగా చేసుకోవాలని అలాగే పోలింగ్ బూతుల వారిగా పటిష్టమైన బిఎల్వో లను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం చాలా ఉందని కాబట్టి ఏదైనా గ్రామములో బిఎల్వోల పనితీరు సరిగా లేని గ్రామాలలో అవసరం అనుకుంటే బిల్వోలను మార్పులు చేసుకోవాలని మధుసూదన శర్మ సభ్యులకు తెలియచేసారు. అలాగే ప్రతినెల మూడవ ఆదివారము రోజున టివిలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని గ్రామాలలో ఎక్కువమంది ప్రజలు పాల్గొని వీక్షించే ఏర్పాటు స్థానిక బిజెపి నాయకులు చేసుకోవాలని తద్వారా బిజెపి పల్లెల్లో త్వరగా బలోపేతం అవుతుందని తెలిపారు. అలాగే గ్రామాలలో ఉన్న సమస్యలను మీ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని,అలా కానీ పక్షములో మండల అధ్యక్షులు ఉషారాజు ద్వారా మన నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి గారి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మెజారిటీ గ్రామాలలో విజయం సాధించేలా మనమందరము కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమము తాలూకా బిఎల్వో కన్వీనర్ రమేష్ యాదవ్,, ఆదోని బిజెపి కో కన్వీనర్ నాగరాజు గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ వాల్మీకి మొదలైన నాయకులతోపాటు పెద్ద ఎత్తున బిజెపి గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధే లక్ష్యంగా సాగుతున్న పనులు : ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

### నీలిషికారి పేట, రామాలయం, పగిడాల రోడ్డు బి ఆర్ ఆర్ నగర్ లో సిసి రోడ్లకు భూమి పూజ.





**నందికొట్కూరు ఆగష్టు 6(నంది పత్రిక )** నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల నందు అభివృద్ధి పనుల్లో భాగంగా కోటి రూపాయల నిధులతో సిసి రోడ్ల నిర్మాణాల భూమి పూజ కార్యక్రమంలో భాగంగా గురువారం నందికొట్కూరు పట్టణంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య పర్యటించారు. ముందుగా నీలి షికారి పేట నందు 37 లక్షల నిధులతో నిర్మించనున్న సిసిరోడ్లు నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరువ్వాగ ఆయనకు వార్డ్ ఇంచార్జ్ నాయకులు ఆషి శింగ్, ఆర్ట్ ధి శెట్టి శ్రీనివాసులు ఘనంగా స్వాగతం పలికారు. కమిషనర్ వెంకటరామిరెడ్డి తన సిబ్బందితో కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తూ స్వాగతం పలికారు. అనంతరం నూతన సిసి రోడ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం పగిడాల రోడ్డు బైరెడ్డి నగర్ సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ అనంతరం రామాలయ విధి లో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడం జరుగుతుందని, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ అమలు కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల ఆశీర్వాదం కూటమి ప్రభుత్వంపై సీఎం చంద్రబాబు నాయకత్వంపై ఉండాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ చైర్మన్ ముర్తుజావలి , టిడిపి పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, నాయకులు లాయర్ జాకీర్ హుస్సేన్, ఎస్ ఎండి జమీల్, ఈ ఎం సురేంద్ర, రజిని కుమార్ రెడ్డి, కాటే పోగు జాన్, ప్రాతకోట రమేష్, నిమ్మకాయల రాజు, గని భాష, మహిళ నాయకురాలు డాక్టర్ వనజ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి, భరత్ రెడ్డి, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డలకు ఆరోగ్యం

### - ఐసిడిఎస్ సూపర్వైజర్లు కుమారి, నాగేశ్వరమ్మ



**కొత్తపల్లి - నంది పత్రిక :** తల్లి పాలతోనే బిడ్డలకు ఆరోగ్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్లు కుమారి, నాగేశ్వరమ్మ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదలుకొని బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డలకు అమృతం లాంటిది అన్నారు. తల్లిపాలతోనే పిల్లలకు ఆరోగ్యం అన్నారు. పుట్టిన వెంటనే పిల్లలకు తల్లిపాలు పట్టించాలి అన్నారు. అలా పట్టించిన పిల్లలకు పెద్దగైన తర్వాత రోగాలు తట్టుకొని శక్తి ఉంటుందన్నారు. డబ్బా పాలు తాపడం వల్ల రోగాలు వస్తున్నాయి అన్నారు. అలాగే అంగన్వాడి సెంటర్లలో లభిస్తున్న పౌష్టికాహారం గురించి విద్యార్థినీలకు వివరించారు. ప్రతి విద్యార్థిని గ్రామాల్లో ఉన్న మహిళలకు పౌష్టికాహారం గురించి వివరించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మండలంలోని అంగన్వాడి సిబ్బంది విద్యార్థినీలు పాల్గొన్నారు.



## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు..

**చాగలమర్రి ఆగస్టు 6 నంది పత్రిక** మండల పరిధిలోని పెద్ద వంగలి గ్రామంలో వైద్యులు డాక్టర్ తస్లీమా సుల్తానా ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టడంతో తల్లికి ఆరోగ్యంతో పాటు శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ కవిత, ఏఎన్ఎం నూర్జహాన్, వరలక్ష్మి, ఆశ వర్కర్లు పద్మావతి రజిని, గర్భిణీ బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# "ఎల్‌నినో" పట్ల ఆందోళన అవసరం లేదు...!!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
### జిల్లాలో సమగ్ర కార్యాచరణతో ప్రత్యామ్నాయ చర్యలు
### ముందస్తు ప్రణాళికతో సాగు, తాగునీటికి ఇబ్బంది రాకుండా చర్యలు
### జిల్లాలో పరిస్థితులు, ప్రత్యామ్నాయ చర్యలను పిపిటి ద్వారా వివరించిన కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
### సమీక్షలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు.. పలు కీలక సూచనలు, సలహాలు



**కడప, బ్యూరో చీఫ్ ఆగస్టు 6: నంది పత్రిక** ప్రభావంతో ఈ ఏడాది జిల్లాలో వర్షపాతం తగ్గినప్పటికీ.. ముందస్తు ప్రణాళిక, జలవనరుల సమర్థ నిర్వహణ, శాఖల సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను ముందుగానే అంచనా వేసి ప్రతి శాఖ కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉంటే కరవు ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో "ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనే సన్నద్ధత చర్యలు"పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే కొత్త కృష్ణ చైతన్య రెడ్డి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావనతో పాటు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం పరిస్థితులు, భూగర్భ జలాల స్థితి, జలాశయాల్లో నీటి నిల్వలు, ఖరీఫ్ సాగు పురోగతి, సహజ వ్యవసాయం, రైతులకు అందిస్తున్న సాంకేతిక సూచనలు, పశు సంవర్ధక, తాగునీటి భద్రత, ప్రజారోగ్యం, శాఖల వారీ కార్యాచరణ ప్రణాళికలను సమగ్రంగా వివరించారు.

జిల్లా ప్రధానంగా వర్షాధార, భూగర్భ జలాలపై ఆధారపడిన వ్యవసాయ ప్రాంతమని, సాగులో అధిక భాగం బోరు నీటి ద్వారానే సాగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రధాన జలాశయాల ద్వారా సాగునీరు, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు నీటి సరఫరా కొనసాగుతోందన్నారు. ఈ ఏడాది జూన్‌జూలై నెలల్లో సాధారణంతో పోలిస్తే 47.3 శాతం వర్షాభావం నమోదైందని, జూన్‌లో 68 మిల్లీమీటర్లకు బదులుగా 50 మిల్లీమీటర్లు, జూలైలో 97 మిల్లీమీటర్లకు బదులుగా కేవలం 24 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైందని తెలిపారు. జూన్ నుంచి ఆగస్టు 6 వరకు నమోదైన ఈ వర్షాభావం ఎల్‌నినో ప్రభావానికి స్పష్టమైన సూచిక అని పేర్కొన్నారు. జిల్లాలోని జలాశయాల్లో మొత్తం నిల్వ సామర్థ్యం 82.26 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం సుమారు 39.88 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. గత మార్చిలోనే జలాశయాలతో పాటు వాటి పరిధిలోని చెరువులను నింపడం వల్ల ప్రస్తుతం దాదాపు 50 శాతం మేర నీటి నిల్వలు కొనసాగుతున్నాయని చెప్పారు. దీంతో ఖరీఫ్, రబీ సాగుతో పాటు వచ్చే వేసవి వరకు తాగునీటి అవసరాలను కూడా నిర్వహించే పరిస్థితి ఉందన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీటి విడుదల ప్రారంభం కావడంతో జీఎన్ఎస్ఎస్ పరిధిలోని జలాశయాల్లో నీటి నిల్వలు మరింత పెరిగే అవకాశం ఉందని వివరించారు. భూగర్భ జలమట్టం గత ఏడాదితో పోలిస్తే సగటున 0.79 మీటర్లు తగ్గిందని, కొన్ని మండలాల్లో 41 నుంచి 45 మీటర్ల లోతులో నీటి మట్టం నమోదవుతోందని తెలిపారు. అయితే దీనికి కేవలం వర్షాభావమే కాకుండా ఆయా ప్రాంతాల భౌగోళిక నిర్మాణం కూడా కారణమని చెప్పారు. అలాంటి మండలాలపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటివరకు సుమారు 70,539 హెక్టార్లలో, అంటే సాధారణ విస్తీర్ణంలో 22.9 శాతం మేర విత్తనాలు పూర్తయ్యాయని తెలిపారు. వేరుశెనగ, పత్తి, పెసర, కంది, సోయాబీన్, పొద్దుతిరుగుడు తదితర పంటల సాగు కొనసాగుతోందని, రాబోయే 7 నుంచి 10 రోజుల్లో మంచి వర్షాలు కురిస్తే సాగు విస్తీర్ణం సాధారణ స్థాయికి చేరుకునే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు పంటలునీటి నిర్వహణ, భూగర్భ జలాల మౌలిక వసతుల బలోపేతం, రైతులకు సహాయక చర్యలు, పశుసంపద సంరక్షణ అనే నాలుగు ప్రధాన అంశాలపై సమగ్ర కార్యాచరణ రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి వారం రైతులకు శాస్త్రీయ వ్యవసాయ సలహాలు అందించడంతో పాటు, రాబోయే ఏడు రోజులు, ఎనిమిది వారాల వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు.సహజ వ్యవసాయం ద్వారా ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించే చర్యలను కూడా ప్రజెంటేషన్‌లో వివరించారు. ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎండీఎస్), విత్తన గుళికల తయారీ, బహుళ పంటల సాగు, జీవ ఎరువుల వినియోగం, కరువు నివారణ నమూనాలు, హాఫ్‌మూన్ విధానం వంటి వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను జిల్లావ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 97,960 మంది రైతులను 1,19,013 ఎకరాల్లో ఈ కార్యక్రమాల కింద లక్ష్యంగా పెట్టుకున్నామని, అధిక ప్రమాద మండలాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. జీవ వనరుల కేంద్రాల ద్వారా సహజ వ్యవసాయ ఉత్పాదకాలు అందుబాటులో ఉంచడం, రైతులకు శిక్షణలు, విత్తన కిట్ల పంపిణీ, పాఠశాలలు, అంగన్‌వాడీలు, స్మార్ట్ కిచెన్లకు సహజ వ్యవసాయ ఉత్పత్తులను అనుసంధానం చేయడం వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.వ్యవసాయంతో పాటు ఉద్యానవనం, పశుసంవర్ధక, తాగునీరు, ప్రజారోగ్యం, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటలు, సూక్ష్మ సాగునీటి విధానాలు, నీటి పొదుపు, మల్చింగ్, పంటల బీమా నమోదు, రైతులకు నిరంతర సాంకేతిక సూచనలు, పశు గ్రాస నిల్వలు, పశువైద్య సేవలు, తాగునీటి వనరుల పరిరక్షణ, వ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు కూడా పలు కీలక సూచనలు చేశారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రాంతానుకూల ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను రైతులకు ముందుగానే అందుబాటులో ఉంచాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి సూచించారు. పశుగ్రాసంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ సి. ఆదినారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలోని ఉపాధి హామీ కూలీలు, సంఘటిత, అసంఘటిత కార్మికులను ఈ-శ్రమ్ ద్వారా నమోదు చేయించి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డ్వామా, డీఆర్డీఏ, మెప్మా అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు అందించే రుణాలను ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులు, జీవనోపాధి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా వినియోగించేలా రుణ ప్రణాళిక రూపొందించాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్‌కు సూచించారు. జిల్లాలోని వాస్తవ పరిస్థితులను ప్రతిరోజూ సమీక్షిస్తూ, నీటి వనరులను అత్యంత పొదుపుగా వినియోగించడం, రైతులకు ఎప్పటికప్పుడు సాంకేతిక సూచనలు అందించడం, శాఖల మధ్య సమన్వయంతో ముందస్తు చర్యలను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ, వర్షాల పరిస్థితిని బట్టి సాగు నిర్ణయాలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

**లికర దీపికల ఆవిష్కరణ...** "ఎల్ నినో" పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర వ్యవసాయ అనుబంధ మంత్రిత్వ శాఖ ప్రచురించిన ప్రత్యేక కర దీపికలను జిల్లా కలెక్టర్.. ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.ల్ ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఇంజినీర్లు, వ్యవసాయ, ఉద్యాన, ప్రకృతి సేద్యం, పశుస6శాఖ, ఎపిఎంఐపి, డ్వామా, డీఆర్డీఏ, ఎల్డిఎం, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## "స్టార్టప్ కడప"కు దాల్మియా వ్యూహాత్మక భాగస్వామ్యం...!!



### స్టార్టప్ కడపపై పునీత్ యదు దాల్మియా ప్రశంసలు... పరిశ్రమలతో అనుసంధానానికి హామీ
### దాల్మియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వీడియో కాన్ఫరెన్స్

**కడప బ్యూరో చీఫ్, ఆగస్టు 6: నంది పత్రిక** జిల్లాలో యువ పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వినూత్న ఆవిష్కరణలకు వేదికగా రూపుదిద్దుకుంటున్న 'స్టార్టప్ కడప'కు ప్రముఖ పారిశ్రామిక సంస్థ దాల్మియా నుంచి వ్యూహాత్మక సహకారం అందించే దిశగా కీలక ముందడుగు పడనున్నాయి. గురువారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి దాల్మియా సంస్థ డైరెక్టర్ పునీత్ యదు దాల్మియాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమై స్టార్టప్ కడప లక్ష్యాలు, కార్యాచరణ, భవిష్యత్ భాగస్వామ్య అవకాశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ, స్టార్టప్ కడపను కేవలం భవనం లేదా ప్రభుత్వ పథకంగా కాకుండా, యువతకు మార్గనిర్దేశం చేసే సమగ్ర పారిశ్రామిక వేదికగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. సమాచార సాంకేతిక రంగానికే పరిమితం కాకుండా వ్యవసాయం, ఉద్యానవనం, ఆహార ప్రాసెసింగ్, తయారీ, సేవారంగం వంటి స్థానిక అవసరాలకు అనుగుణమైన అన్ని రంగాల స్టార్టప్‌లకు అవకాశాలు కల్పించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వివరించారు. స్టార్టప్ కడప ప్రారంభ దశలోనే విశేష స్పందన లభిస్తోందని, ఇప్పటివరకు సుమారు 40 స్టార్టప్‌ల నుంచి ఆసక్తి వ్యక్తీకరణల (ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్) అందాయని అధికారులు సమావేశంలో వివరించారు. ఇప్పటికే వ్యాపారాలు నిర్వహిస్తున్న సంస్థలు కూడా మార్గదర్శకత్వం, సాంకేతిక సహకారం, మార్కెటింగ్, పెట్టుబడుల అనుసంధానం కోసం స్టార్టప్ కడపతో కలిసి పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. ప్రతిపాదించారు ఈ సందర్భంగా పునీత్ దాల్మియా మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సమగ్ర స్టార్టప్ వేదికను ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు యువతకు స్ఫూర్తినిచ్చే మార్గదర్శకత్వం, పరిశ్రమలతో అనుసంధానం, పెట్టుబడిదారులతో పరిచయాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. దాల్మియా సంస్థ తరపున స్టార్టప్ కడపకు పలు కీలక సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన హామీ ఇచ్చారు. సిమెంట్ రంగంతో పాటు ఇతర రంగాల్లో ఎదురవుతున్న సమస్యలను 'ప్రాబ్లమ్ స్టేట్‌మెంట్స్' రూపంలో స్టార్టప్‌లకు అందించడం, వాటికి వినూత్న పరిష్కారాలు అభివృద్ధి చేసే అవకాశం కల్పించడం, సక్సెస్ నమూనా తొలి వినియోగదారులుగా పరిశ్రమలకు సహకరించడం వంటి అంశాలను ప్రతిపాదించారు.అలాగే బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో విజయవంతమైన స్టార్టప్‌లను ప్రత్యక్షంగా సందర్శించేలా యువ పారిశ్రామికవేత్తలకు అధ్యయన పర్యటనలు నిర్వహించాలని సూచించారు. అనుభవజ్ఞులైన వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు, మార్గదర్శకులతో ప్రత్యేక మెంటర్‌షిప్ కార్యక్రమాలు నిర్వహించేందుకు కూడా సహకరిస్తామని తెలిపారు. తమ బృందం స్టార్టప్ కడపలో నిర్వహించే శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొని యువతకు మార్గనిర్దేశం చేస్తుందని చెప్పారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, ప్రభుత్వం మౌలిక సదుపాయాలు, అనుకూల వాతావరణాన్ని కల్పిస్తుందని, పరిశ్రమలు, పెట్టుబడిదారులు, మెంటర్లు కలిసి ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళితే కడప జిల్లా దేశంలో ఆదర్శ స్టార్టప్ కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. స్టార్టప్ కడపను ప్రభుత్వ కార్యాలయంగా కాకుండా, పరిశ్రమల ఆధ్వర్యంలో ముందుకు సాగే సజీవ ఆవిష్కరణల వేదికగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. సమావేశంలో పునీత్ యదు దాల్మియాతో పాటు.. సంస్థ ప్రతినిధులు సాహిల్, అనూప్ మిట్టల్, అరిందమ్ ముఖర్జీ, కె.సి. బిర్లా, భాస్కర్, అర్పన్ పాల్గొనగా... స్టార్టప్ కడప బృందం తరపున సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, సురేష్ కుమార్, నిహాద్, శ్రీకాంత్ తదితరులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు త్వరలో నంద్యాల టిడ్కో ఇళ్ల అందజేత

### గృహాల నిర్మాణ పనులు, మౌలిక వసతులపై క్షేత్రస్థాయి సమగ్ర పరిశీలన
### టిడ్కో ఎండీ బి. సునీల్ కుమార్ రెడ్డి, టీడీపీ యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ సంయుక్త తనిఖీ



**నంద్యాల సిటీ బ్యూరో ఆగష్టు 6 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని టిడ్కో గృహాల నిర్మాణ పనులు, మౌలిక వసతులు మరియు లబ్ధిదారులకు ఇళ్ల అప్పగింత ప్రక్రియపై గురువారం టిడ్కో ఎండీ బి. సునీల్ కుమార్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ తో కలిసి క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా గృహాల నిర్మాణ నాణ్యత, విద్యుత్ వైరింగ్, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు మరియు వీధి దీపాలు తదితర మౌలిక వసతుల పురోగతిని అధికారులతో కలిసి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించి, మిగిలిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ టిడ్కో లబ్ధిదారుల సొంతింటి కలను త్వరలోనే సాకారం చేసేందుకు ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని రకాల మౌలిక సదుపాయాలతో కూడిన గృహాలను త్వరలోనే అందజేసేందుకు పనులు వేగంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

## నంద్యాల పట్టణంలో పేదలకు ఇంటి స్థలాలు వచ్చేంతవరకు పోరాటం ఆగదు




**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 06 . (నంది పత్రిక ):**ఆగస్టు 6 నుండి 15 వరకు పాదయాత్రలలో భాగంగా నంద్యాల పట్టణంలోని నూనెపల్లె. ఏకలవ్య నగర్.ఆచార్య కాలనీ మారుతి నగర్ లో ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ ప్రచారాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ప్రారంభించడం జరిగింది.సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన జరిగింది ఈ ప్రచార ఆందోళనలో నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి నాగరాముడు రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు ధనుంజయ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రజిత మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ సిపిఐ నాయకులు రాజా సార్ హరినాథ్ సుబ్బారెడ్డి సామెల్ రాజు హాజరైనారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ గత శతాబ్ద కాలానికి పైగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అపూర్వమైన పురోగతిని సాధిస్తున్నట్లు ఒక చిత్రాన్ని ప్రాజెక్టు చేస్తుంది కానీ కోట్లాదిమంది ప్రజల నిజ జీవిత అనుభవాలు మాత్రం ఎందుకు భిన్నమైన కథను చెబుతున్నాయి యువత పోటీ పరీక్షల కోసం ఏళ్ల తరబడి సన్నద్ధమవుతుంటే నియామకాలు ఆలస్యం కావడం రద్దు కావడం లేదా వరుస పేపర్ లీకేజీల వల్ల పక్కదారి పట్టడం వంటివి జరుగుతున్నాయి.కూటమి ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలం కావడం జరిగింది నంద్యాల పట్టణంలో అరకులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇంటికి నాలుగు లక్షలు కాకుండా ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.నంద్యాల పట్టణంలో గత సంవత్సరము నుండి ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి దాదాపు నాలుగు వేల మంది అర్జీలను వ్యక్తిగతంగా సచివాలయంలో ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఇప్పించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుంది వెంటనే నంద్యాల పట్టణంలో నివాసాలకు అనువైన ప్రాంతాలలో చెప్పిన ప్రకారము పట్టణములో ప్రతి పేదవానికి రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఇవ్వాలని అన్నారు.ప్రచార ఆందోళన ముగిసిన తర్వాత ఈ నెల 17వ తారీఖున ఇంటి స్థలాల అర్జీదారులతో చలో కలెక్టర్ కార్యాలయం తెలుపుతూ కలెక్టర్ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు సిపిఐ చేసే ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతలయ్య టీం వచ్చి ప్రచారంలో పాల్గొని మద్దతు తెలపడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో నూనెపల్లె ఏకలవ్య నగర్ ఆచారి కాలనీ మారుతి నగర్ వాసులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## మంత్రి నియోజకవర్గంలో క్షీణించిన శాంతి భద్రతలు

### కోవెలకుంట్లలో నేరాలను అదుపు చేయని పోలీసులు

### వరుస దోపిడీలు దొంగతనాలతో బెంబేలెత్తుతున్న జనాలు

**కోవెలకుంట్ల ఆగస్టు 6 నంది పత్రిక** సాక్షాత్తు ఒక మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గం లో శాంతిభద్రతలు క్షీణించాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని కోవెలకుంటలో శాంతిభద్రతలు అదుపుతప్పి పూర్తిగా క్షీణించాయి . ఇందుకు పట్టణంలో ఈ మధ్యకాలంలో జరుగుతున్న వరుస దోపిడీలు దొంగతనాలే నిదర్శనంగా పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.. గతంలో కోవెలకుంట్ల పట్టణంలో ఉన్న సత్యనారాయణ స్వామి ఆలయము, శిరిడి సాయిబాబా ఆలయంలో దోపిడీలు జరగగా, పక్కనే ఉన్న సౌదరిదిన్నె గ్రామంలో ఒక దొంగ మాయల పకీరు వేషంలో వచ్చి వివాహితను మోసం చేసి ఇంట్లోని 50 వేల రూపాయలతో ఉడయించాడు. ఇదిలా ఉండగా నిన్నటికి నిన్న పట్టణంలోని స్కంద కాలనీలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి ఇంటికి తాళం వేసి దూర ప్రాంతానికి వెళ్లగా ఇంట్లో దోపిడీ జరిగింది. ఇదిలా ఉండగా 10 రోజుల క్రితం పట్టణంలో మరో సంఘటన జరిగింది. ఇక్కడ ఓ మహిళ నకిలీ వైద్యానికి బలి అయింది.ఇళ్లూరు కొత్తపేటకు చెందిన ఆ మహిళ మోకాళ్ళ నొప్పులతో బాధాడుతూ వైద్యం కోసం పట్టణంలోనే పోలీస్ స్టేషన్కు కూత వేటు దూరంలో ఆసుపత్రిని నిర్వహిస్తున్న ఒక ఆర్ఎంపి వైద్యుడి వద్దకు వైద్యం కోసం రాగా ఆ వైద్యుడు అధిక డోస్ ఇంజిక్షన్లు ఇచ్చి రోగి ప్రాణం తీశాడు. కేసు నమోదు చేయాల్సిన పోలీసులు రోగి బంధువులు వైద్యుని మధ్య రాజీ కుదిర్చినట్లు సమాచారం.ఇలా వరుస దొంగతనాలు దోపిడీలు, మోసాలు జరుగుతున్నప్పటికీ పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో మంత్రి సొంత నియోజకవర్గం లో ఇదేంటని ప్రజలు విమర్శిస్తున్నారు.దోపిడీదారులకు మోసగాళ్లకు కోవెలకుంట్ల పట్టణం కే రాఫ్ అడ్రస్ గా మారిందని పలువురు అంటున్నారు.

## మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతాం

### రిలే నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థి యువతకు సంఘీభావం తెలిపిన నంద్యాల జిల్లా అధ్యక్షుడు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**కర్నూల్ సిటీ నందిపత్రిక** మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రిలే నిరాహార దీక్ష చేపట్టిన డీఎస్సీ అభ్యర్థులు, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం, యువజన విభాగం నాయకులకు నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి సంఘీభావం తెలిపారు.సాయంత్రం 5 గంటలకు దీక్షా శిబిరాన్ని సందర్శించిన కాటసాని రామభూపాల్ రెడ్డి దీక్షలో పాల్గొన్న వారికి నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన చంద్రబాబులోకేష్ ప్రభుత్వం నేడు నిరుద్యోగ యువతకు అన్యాయం, అవమానం, నిరాశ మాత్రమే మిగిల్చిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. డీఎస్సీలో జరిగిన అవకతవకలపై సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం, ప్రశ్నించిన అభ్యర్థులనే ఇబ్బందులకు గురిచేయడం దారుణమని, ఎన్నికల హామీలన్నింటినీ విస్మరించి యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు.డీఎస్సీ అభ్యర్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ వారి పక్షాన నిలబడి ప్రతి వేదికపై పోరాడుతుందని, నిరుద్యోగ యువత హక్కుల సాధనే తమ లక్ష్యమని కాటసాని రామభూపాల్ రెడ్డి స్పష్టం చేశారు.అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, ఈ నెల 10న విద్యార్థులు,నిరుద్యోగ యువతతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నూలు నగర మాజీ మేయర్ బి. వై రామయ్య , డీఎస్సీ అభ్యర్థులు, యువజన, విద్యార్థి విభాగం నాయకులు, వైయస్సార్సీపి మాజీ కార్పొరేటర్లు, కల్లూరు మండల నాయకులు, అనుబంధ విభాగాల లో వివిధ హోదాలో ఉన్నవారు పాల్గొన్నారు.

## “తల్లికి వందనం రూ.13,000 అందిందా..? ప్రజల మద్దతుతో 29వ వార్డులో ఎన్ఎండి ఫయాజ్ డోర్ టు డోర్ ప్రచారం!“



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 6 ( నంది పత్రిక )** రాష్ట్ర తెలుగుదేశం యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గారు నంద్యాల పట్టణంలోని 29వ వార్డు నూనెపల్లి సమీపంలో ఇంటింటికీ తిరుగుతూ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, గత రెండు సంవత్సరాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా “తల్లికి వందనం“ పథకం ద్వారా ప్రతి కుటుంబంలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి రూ.13,000 చొప్పున ఆర్థిక సహాయం అందుతున్నట్లు ప్రజలకు వివరించారు. తమ కుటుంబాల్లోని విద్యార్థులకు ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ మంజుల సుబ్బరాయుడు గారు, దస్తగిరి, సుంకన్న, మంజుల సుధాకర్, సంపంగి జయకృష్ణ, అద్దంకి నాగరాజు, నాగరత్నమ్మ, నారాయణ, కప్పల నరేష్, కౌశిక్ యశ్వంత్, మున్నా తదితరులు పాల్గొని ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.



## కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధిసంక్షేమ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న టీడీపీ నాయకులు



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రజలకు వివరించే “ఇంటింటికి సంక్షేమంఅభివృద్ధి“ కార్యక్రమం మండగిరి పంచాయతీ పరిధిలోని క్లస్టర్10లో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, మాజీ ఎంపీపీ మురళి పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి వర్గం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టిన కార్యక్రమాలు, పారదర్శక పాలన, అభివృద్ధి పనులను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందన్నారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ ప్రభుత్వ విజయాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, బాబురావు బాబురావు,కల్లుబావి మల్లికార్జున, నాగేంద్ర, భాస్కర్, విజయ్, రాఘవరెడ్డి, దేవేంద్ర, పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలకు మంత్రి బాధ్యత వహించి రాజీనామా చేయాలి... మాజీ ఎమ్మెల్యే




**బనగానపల్లె ఆగస్టు 6 నంది పత్రిక** ఇటీవల జరిగిన ఉపాధ్యాయ నియామకాల్లో జరిగిన అవినీతి అక్రమాలకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని బనగానపల్లె మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి డిమాండ్ చేశారు . గురువారము బనగానపల్లి పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం ఎదురుగా వైఎస్ఆర్సిపి యువజన విద్యార్థుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ నియామకాల్లో జరిగిన అవినీతి అక్రమాలకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు మొదలయ్యాయి. దీక్షాస్థలికి వచ్చిన మాజీ శాసనసభ్యులు రిలే దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేసి కష్టపడి చదివిన వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా డబ్బులు ఇచ్చిన వారికి ఉద్యోగాలను అమ్మివేసారని నిజాలు బయటపడినప్పటికీ ముఖ్యమంత్రి గానీ మంత్రి నారా లోకేష్ గాని దీనిపై స్పందించకపోవడం వారి నైతికతకు నిదర్శనం అన్నారు. ఉపాధ్యాయ నియామకాల్లో జరిగిన అవినీతికి నైతిక బాధ్యతగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో మొదటి రోజు బనగానపల్లె మండల యువత అజయ్ కుమార్,సురేష్,తరుణ్ కుమార్,సురేంద్ర,మధు శేఖర్,అబ్దుల్ గఫూర్ , సాగర్,విజయ్, రాము,రవీంద్ర,మధు,హరికృష్ణ,విజయ్ కుమార్, విక్రాంత్ కుమార్,టంగుటూరు మధు,మహేష్,భాస్కర్,ఓబులేసు లు దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమం లో అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, అత్తర్ జాహీద్ హుస్సేన్,అబ్దుల్ ఖైర్,సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,అంబటి రవి రెడ్డి,సురేష్ కుమార్,సన్నల జనార్ధన్ రెడ్డి,ఎర్రగుడి రామసుబ్బారెడ్డి,రామకృష్ణాపురం నాగేంద్ర,నీలి శ్రీనివాసులు,గడ్డం అమీర్,జస్వంత్ రెడ్డి,అబ్దుల్ గని,కార్పెంటర్ చాంద్ బాషా,బాసిత్,మాబాషా,మహమ్మద్ హుస్సేన్,లారీ కరీం, సుదర్శన్ రెడ్డి,ఎంపిటిసి తాహిర్, సాదక్ హుస్సేన్,తిరుపేం రెడ్డి,కూరగాయల రహిమాన్,రమణ,గౌస్ పీరా,మెకానిక్ అబిద్, మూర్తుజా హుస్సేన్,తెలుగుపేట మద్దయ్య, చిన్నపరెడ్డి,దస్తగిరి, కృష్ణారెడ్డి, సాబ్జాన్, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## పోతులపాడు నుంచి నాలుగువేల క్యూసెక్కుల నీటి విడుదల





**జూపాడుబంగ్లా,ఆగస్టు: 6:( నంది పత్రిక)** పోతులపాడు రెగ్యులేటర్ నుంచి దిగువకు తాగు నీటి అవసరాల నిమిత్తము నీటిని విడుదల చేస్తున్నట్లు నీటిపారుదల శాఖ ఎస్ ఈ శివ శంకర్ రెడ్డి, ఈ ఈ సుబ్రహ్మణ్యం రెడ్డి అన్నారు. గురువారం ఉదయం పోతిరెడ్డిపాడు 5,6 గేట్లు పూజలు చేసి స్విచ్ ఆన్ చేసి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం కృష్ణమ్మకు జలహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల దిగువకు తాగునీటి అవసరాల కోసం రెండువేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు. శ్రీశైలం జలాశయం లోనికి ఎగువ ప్రాంతం నుంచి ఇన్ఫ్లో పెరిగినట్లుతే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నీటి విడుదల పెంచుతామని అన్నారు. నీటిని వృధా చేయకుండా వినియోగించుకోవాలని అన్నారు. శ్రీశైలం జలాశయంలోనికి ఎగువ ప్రాంతం నుంచి 2 లక్షల క్యూసెక్కుల కు పైగా వస్తున్నాయని అన్నారు. సాయంత్రం శ్రీశైలం జలాశయంలోకి 871 అడుగుల మేరకు చేయడంతో మరో రెండు వేల క్యూసెక్కుల నీటిని పెంచి మొత్తము 4 వేల క్యూసెక్కులను పెంచన్నట్లు అధికారులు తెలిపారు. జిఓ కు విడుదల చేసిన మొత్తం నీటిని భానుకచెర్ల క్రాస్ హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగు గంగా కాల్వకు మళ్లించినట్లు అధికారులు తెలిపారు.

## 167కే జాతీయ రహదారి పనుల పరిశీలన: వేగవంతంగా కొత్త వంతెన నిర్మాణం



**వెలుగోడు, ఆగస్టు 06 (నంది పత్రిక):** 167కే జాతీయ రహదారి పనులలో భాగంగా వెలుగోడు మండల పరిధిలోని బోయిరేవుల వద్ద జరుగుతున్న నిర్మాణ పనులను గురువారం అధికారులు, కాంట్రాక్టర్ల బృందం పరిశీలించింది. సెంట్రల్ టీమ్ ప్రతినిధి శంకర్‌కు కాంట్రాక్టర్ రాజశేఖర్ రెడ్డి రోడ్డు మరియు వంతెన పనుల పురోగతిని సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా బ్రిటిష్ కాలం నాటి పాత బోయిరేవుల వంతెన పక్కనే నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను అధికారులు ప్రత్యేకంగా సందర్శించారు. నిర్మాణ దశలు, నాణ్యతా ప్రమాణాలు, మరియు పనుల వేగం గురించి కాంట్రాక్టర్ వివరించగా, పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజావాడకంలోకి తీసుకురావాలని అధికారులు సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో సెంట్రల్ ప్రతినిధి శంకర్, కాంట్రాక్టర్ రాజశేఖర్ రెడ్డితో పాటు గోపాల్ మరియు జాతీయ రహదారుల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలలో పరిశుభ్రత ప్రమాణాలు మెరుగుపరచాలి



**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 06 (నంది పత్రిక):** గ్రామాలలో పరిశుభ్రత ప్రమాణాలు మెరుగుపరచాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో గురువారం ఎంపీడీవో ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామాల అభివృద్ధి తదితర పారిశుద్ధ్య ప్రమాణాలపై డిప్యూటీ ఎంపీడీవో బాలాంజనేయులు పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. గ్రామాలలో ప్రభుత్వ లక్ష్యాలను విధివిధానాలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పచ్చదనం పెంపే లక్ష్యంగా.. రుద్రవరం అడవుల్లో 2 లక్షల విత్తన బంతులు!



**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 06 (నంది పత్రిక):** రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించే దిశగా ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘సీడ్ బాల్స్‘ (విత్తన బంతులు) కార్యక్రమంలో భాగంగా, రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలో 2 లక్షల విత్తన బంతులను విజయవంతంగా అడవిలో వెదజల్లినట్లు రేంజ్ ఆఫీసర్ ఎస్. ముర్తుజావలి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించాలనే లక్ష్యంతో నంద్యాల వన్యప్రాణి విభాగానికి కేటాయించిన 6 లక్షల బంతుల్లోంచి ఈ 2 లక్షలను రుద్రవరం, అహోబిలం, చాగలమర్రి కేంద్రాల్లో తయారు చేశారు. మట్టి, ఆవుపేడ, కొబ్బరి పీచు తదితర మిశ్రమాలతో ఒక్కోటి కేవలం రూ.4-6 తక్కువ ఖర్చుతో తయారయ్యే ఈ సీడ్ బాల్స్‌లో వేప, చింత, మర్రి, టేకు, ఇప్ప తదితర స్థానిక అటవీ జాతుల విత్తనాలను నింపారు. నర్సరీల అవసరం లేకుండా, సుమారు 70 శాతం అంకురోత్పత్తి రేటును సాధించే ఈ పర్యావరణహిత విధానం ద్వారా, వర్షాలు కురుస్తున్న ప్రస్తుత తరుణంలో నంద్యాల డీడీ పీటీ చైతన్యకుమార్ రెడ్డి, సబ్ డీఎఫ్ఓ శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు డ్రోన్లు, వాలంటీర్లు, విద్యార్థుల సహాయంతో వీటిని అటవీ, దుర్గమ కొండ ప్రాంతాల్లో పంపిణీ చేశామని, దీనివల్ల పర్యావరణ సమతుల్యతతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయని ఆయన స్పష్టం చేశారు.



# పట్టణ నిరాశ్రయులకు ప్రభుత్వం తరపున అండగా ఉంటాం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 6 నంది పత్రిక,** పట్టణ నిరాశ్రయు లకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం పట్టణం లోని వీరమ్మ పార్కు ఎదురుగా ఉన్న నిరాశ్రయుల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడు తూ పట్టణ నిరాశ్ర యుల వసతి గృహన్ని11లక్షల రూపాయలతో మర మ్మతులు చేపట్టి సుందరంగాతయా రు చేశామని చెప్పారు. యవ్వనం లో సమాజం కోసంఅనేక సేవలు చేసిన వృద్ధులకు ప్రతి ఒక్కరు తమకు చేతనైన సహాయం చేయాలని ఆమె చెప్పారు. ఇటీవల నిరాశ్రయ కేంద్రానికి వచ్చినప్పుడు వృద్ధులు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చా రని అవసరం వారికి అవసరమైన పనుల ను వెంటనే చేపట్టా మని ఆమె చెప్పారు. నిరాశ్రయ కేంద్రంలో వృద్ధులకు ఏమైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ చెప్పారు. నిరాశ్రయ కేంద్రంలో వృద్ధులకు వైద్య పరీక్షలు చేయించా లని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సి పల్ శాఖ ద్వారా నిరాశ్రయుల కేంద్రం లో చేపట్టిన పనుల ను స్వయంగా కలెక్టర్ పరిశీలించా రు. ఈసందర్భం గా నిరాశ్రయ కేంద్రం లోని వృద్ధులు జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ రామ చంద్రారెడ్డి, సహాయ కమిషనర్ రాంబాబు, ఎన్జీఓ ప్రతినిధులు బ్రహ్మం, భువన,తదితరులు పాల్గొన్నారు.



# గత రెండేళ్లలో వివిధ శాఖల్లో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన విజయాలు సమగ్రనివేదికలు సిద్ధంచెయ్యాలి

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...



**ఏలూరు బ్యూరో చీఫ్ , ఆగస్టు 6: నంది పత్రిక** జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలలో గత రెండు సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన విజయాలపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వి ఆదేశించారు. జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో గురువారం ఈ నెల 10వ తేదీ కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సంబంధిత శాఖలు అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల కలిదిండి మండలంలో పర్యటన సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు గత రెండు సంవత్సరాలుగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన విజయాలను వివిధ శాఖలు అధికారులు నివేదికరూపంలో సిద్ధం చెయ్యాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా జిల్లాలో పట్టాదార్ పాస్ పుస్తకాల జారీకి సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన రీ సర్వే, జారీ చేసిన పట్టాదార్ పాస్ పుస్తకాల వివరాలపై సమగ్ర సమాచారం వెంటనే అందించాలన్నారు. ప్రతి శాఖ తమ ప్రొఫైల్, ముఖ్యకార్యకలాపాలు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుతీరు, సాధించిన పురోగతి, విజయాలను సమగ్రంగా పొందుపరిచే విధంగా నివేదికలు సిద్ధంచెయ్యాలని అన్నారు. అలాగే పబ్లిక్ ప్రవేటు పార్టనర్ షిప్ కింద చేపట్టిన బంగారు కుటుంబాలు దత్తత కార్యక్రమాలు, పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్లు, 22 (ఏ) కేసులు పరిష్కారం, ఫిర్యాదులు పరిష్కార స్థితిని సమాచారం అందించాలని అన్నారు. కీపెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కె పి ఐ) ఆధారంగా శాఖలు పనితీరు, లక్ష్యాలు సాధన, ప్రత్యేక కార్యక్రమాలు వివరాలను స్పష్టంగా నమోదు చెయ్యాలని ఆదేశించారు. ఖచ్చితమైన సమాచారం తాజా గణాంకాలతో, శాఖలు వారీగా క్రమబద్ధంగా, స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన నివేదికలు నిర్ణీత గడువులోగా సమర్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, జిల్లాలో సాధించిన పురోగతిని ప్రతిబింబించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నివేదికలు అందించాలని తెలిపారు. జూన్ 2024 నుండి నుండి శాఖలు వారీగా ప్రతిశాఖ సమగ్ర సమాచారం, విజయగాధలతో పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కు సీడీలను రూపొందించాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి ,. జిల్లా రెవిన్యూ అధికారి యం.శ్రీదేవి, విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎల్.దేవకీ దేవి, వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసు ఛేదన అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

### రూ.15 లక్షల విలువైన 115 గ్రాముల బంగారం స్వాధీనం




**నంద్యాల క్రైం, ఆగస్టు 06(నంది పత్రిక):–** నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నమోదైన ఇంటి దొంగతనం కేసును పోలీసులు ఛేదించి, అంతరాష్ట్ర దొంగను అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ.15 లక్షల విలువైన 115 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.2025 మార్చి 7న శివసాయి గార్డెన్‌లోని ఓ ఇంటిలో జరిగిన చోరీపై నమోదైన కేసులో, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఆదేశాల మేరకు, ఏఎస్పీ సుస్మిత పర్యవేక్షణలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. గురువారం రైతునగర్ బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, కేసులో తన ప్రమేయాన్ని అంగీకరించాడు.అరెస్టు అయిన నిందితుడు కర్ణాటక రాష్ట్రం ఉత్తర కన్నడ జిల్లా దండేలికి చెందిన జాఫర్ అలీ మహమ్మద్ హనీఫ్ సాగర్ (36)గా పోలీసులు గుర్తించారు. మరో నిందితుడు మృతిచెందగా, ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించి నిందితుడిని పట్టుకున్న సీఐ ఆర్. ఈశ్వరయ్య, సీసీఎస్ ఇన్స్పెక్టర్ పి. సురేష్ కుమార్‌తో పాటు పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

# నేడు బండి ఆత్మకూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహణ



**నంద్యాల బ్యూరో, ఆగస్టు, 07(నంది పత్రిక):–** జిల్లా పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావడం, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడం లక్ష్యంగా చేపట్టిన "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 07వ తేదీన శ్రీశైలం నియోజకవర్గంలోని బండి ఆత్మకూరు మండలం పార్నపల్లె గ్రామంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బండి ఆత్మకూరు మండలంలోని పార్నపల్లె గ్రామంలో టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి, సంబంధిత శాఖల ద్వారా తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను నేరుగా పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని బండి ఆత్మకూరు మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి విజ్ఞప్తి చేశారు.

# ఆరోగ్యకరమైన సమాజానికి తల్లిపాలే పునాది బాలింతలు, తల్లులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...





## చిన్నారులతో ముచ్చటిస్తూ, వారితో కలిసి 'చిట్టి చిలకమ్మా' 'ట్వింకిల్ ట్వింకిల్' అంటూ పాటలు పాడిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి .

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 6 నంది పత్రిక** తల్లిపాల వారోత్సవాల సందర్భంగా భీమవరంలో ఇందిరాగాంధీ మునిసిపల్ ప్రైమరీ పాఠశాలలో గల అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందర్శించారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధి, పౌష్టికాహారం మరియు ఆరోగ్య పరిస్థితులపై స్వయంగా ఆమె పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన గర్భిణీలు, బాలింతలు , తల్లులతో కలెక్టర్ మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే ముర్రుపాలు (తొలిపాలు) తప్పనిసరిగా పట్టించాలని, ఇది బిడ్డకు మొదటి టీకా లాగా పనిచేసి రోగనిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు. శిశువుకు మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, నీరు లేదా ఇతర సీసా పాలు అస్సలు పట్టకూడదని స్పష్టం చేశారు. గర్భిణీలు, బాలింతలు తమ ఆహారంలో పప్పులు, ఆకుకూరలు, పాలు, గుడ్లు వంటి పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని, అంగన్వాడీల ద్వారా అందే సంపూర్ణ పోషణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి తల్లికి వివరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన సంరక్షణ మరియు ఎదుగుదల లోపాలను ప్రారంభంలోనే గుర్తించే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతి ఒక్క తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అధికారులను, అంగన్వాడీ సిబ్బందిని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. చిన్నారులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. వారితో కలిసి "ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్", "చిట్టి చిలకమ్మా" అంటూ పాటలు పాడి, చిన్నారులతో కూడా పాడించారు. చిన్నారులతో సరదాగా గడుపుతూ వారి ఉత్సాహాన్ని పెంచారు.నవచేతన యాప్‌తో చిన్నారుల సమగ్ర వికాస పరిశీలన...లిజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. నవచేతన యాప్ ద్వారా ఈ సి డి స్క్రీనింగ్ మరియు యాక్టివిటీలను స్వయంగా పరిశీలించిన ఆమె, చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి అవసరమైన చర్యలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. నవచేతన యాప్ ద్వారా ఈసీడీ స్క్రీనింగ్, యాక్టివిటీల పరిశీలన చేయాలని ఆమె అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సమగ్ర అభివృద్ధిని గుర్తించేందుకు నవచేతన యాప్‌లో పిల్లల చిన్ననాటి సమగ్ర అభివృద్ధి స్క్రీనింగ్ నిర్వహిస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ యాప్‌లో పిల్లల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారు, యాప్ సూచనల ప్రకారం టీచర్లు పిల్లలతో ఎలాంటి యాక్టివిటీస్ చేయిస్తున్నారనే అంశాలను ఆమె క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా, యాప్‌లోని విధానాల ప్రకారం పిల్లలతో కొన్ని యాక్టివిటీలను స్వయంగా చేయించి మరీ పరిశీలించారు. చిన్నారుల వయస్సుకు అనుగుణంగా వారి శారీరక, మానసిక, సామాజిక, భాషా అభివృద్ధిని ఎప్పటికప్పుడు ఈ యాప్ ద్వారా పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఇన్చార్జి పిడి పి విజయలక్ష్మి, సిడిపిఓ భీమవరం టీ కె వి లక్ష్మీకాంతం, సూపర్వైజర్ డి అనిల్ కుమారి తదితరులు పాల్గొన్నారు.







# 45.74 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 6 నంది పత్రిక** ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సీఎంఆర్ఎఫ్ కింద 46 మంది బాధిత కుటుంబాలకు 45,74,226, లక్షల రూపాయలు విలువచేసే చెక్కులను పంపిణీ చేశారు .ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఈ సహాయం అందడం ఆనందంగా ఉందని లబ్ధిదారులు పేర్కొన్నారు . సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమాఅఖిలప్రియ ,సీఎం నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమంపై ( ఆర్ బి ఎస్ కే) జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమీక్ష.

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 6 నంది పత్రిక** జిల్లా కలెక్టరేట్, కలెక్టర్ ఛాంబర్ నందు గురువారం రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమం కార్యాచరణ ప్రణాళిక అమలుపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి, ఆర్ బి ఎస్ కె జిల్లా కోఆర్డినేటర్ లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో నూతనంగా మొదలు పెడుతున్న ఆర్ బి ఎస్ కే 2.ా అప్పుడే పుట్టిన పిల్లలు దగ్గర నుంచి 18 సంవత్సరాల వరకు ఆరోగ్య పరీక్షలు మీద సమీక్ష నిర్వహించారు.. జిల్లాలో గల పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారి వివరములు ఆన్లైన్ నందు నమోదు చేయాలన్నారు. అలాగే ఈ స్క్రీనింగ్ నందు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్న యెడల వారిని తమ పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం కు పంపించాలన్నారు. ఆర్ బి ఎస్ కె ప్రోగ్రామ్ క్రింద ఉన్న జిల్లా ఆసుపత్రి నందు గల జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం పనితీరు, ఆ కేంద్రంలో గల సిబ్బంది యొక్క పనితీరు, సంబంధిత నివేదికలు కలెక్టర్ పరిశీలించారు. జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం సేవలు వినియోగించుకునేలా తగు ఏర్పాట్లు చెయ్యవలసిందిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు... ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ ఎం.రవిబాబు, జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి ఈ. నారాయణ, ఆర్ బి ఎస్ కే జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిషోర్, ఐసిడిఎస్ ఇంచార్జ్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.



# గిరిజన సుస్థిరాభివృద్ధి కై కూటమి ప్రభుత్వం విశేష కృషి

## రేషన్ సరుకులతో పాటు ఇతర నాణ్యమైన నిత్యవసర వస్తువులను వినియోగదారులకు అందించడమే

### "మీ మార్ట్ "ఏర్పాటు లక్ష్యం - జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ



**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 6 నంది పత్రిక** కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో గురువారం రేషన్ షాపు డీలర్లకు జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ కేర్ కల్పశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1052 మంది రేషన్ షాపు డీలర్లలో 141 మంది డీలర్లు మీ మార్ట్ లు గా నిర్వహించడానికి ముందుకు వచ్చారన్నారు. ప్రభుత్వం రేషన్ షాపు డీలర్ల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం, వారి జీవనోపాధిని స్థిరపరచడం, షాపులను ఆధునిక రిటేరియల్ కేంద్రాలుగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా మీ మార్ట్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రేషన్ సరుకులతో పాటు నిత్యవసర వస్తువులు విక్రయించే అవకాశం కల్పించబడుతుందన్నారు. భవిష్యత్తులో డీలర్ల కుటుంబానికి స్థిరమైన వ్యాపార వనరుగా మారుతుందన్నారు. మీ మార్ట్ లలో ఎమ్మార్పీ కన్నా ఒక్క రూపాయి కూడా ఎక్కువ అమ్మకూడదన్నారు. వినియోగదారులతో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. రేషన్ సరుకులతో పాటు నాణ్యమైన నిత్యవసర వస్తువులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలన్నారు. రికార్డులు నిర్వహించడంతోపాటు అమ్మకాలకు సంబంధించి ఎప్పటికప్పుడు యాప్ లో అప్డేట్ చేయాలన్నారు. డీలర్ అవసరాన్ని బట్టి యూనియన్ బ్యాంక్ ద్వారా ఒక లక్ష రూపాయల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు డీలర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ ఎన్ సరోజ, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ఎండి ఇబ్రహీం, రేషన్ షాప్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

## అర్హమైన అన్ని వసతులు అందించాల్సిందే

## రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 6 నంది పత్రిక**రాజ్యాంగబద్ధంగా ఆదివాసీలకు దక్కాల్సిన సకల సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు.విశాఖ జిల్లాలో రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ప్రతినిధుల బృందం గురువారం పలు విద్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టభద్రుల శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ పి.రాజశేఖరం సౌజన్యంలో నిర్వహించిన స్థానిక ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ పాఠశాల (బాలికలు) లో గురువారం బృందం ప్రత్యేక పర్యవేక్షణ చేశారు. ఆయా చోట్ల చేపట్టిన తనిఖీల్లో ఆదివాసీ విద్యార్థులకు అందుతున్న సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. విద్యా వ్యవస్థ బలోపేతం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నీట్ పుస్తకాలు ,కాస్మొటిక్ వస్తువులు, బ్యాగ్ లు, షూస్, వసతి గృహాల్లో అయితే బెడ్లు, దుప్పట్లు వగైరా వస్తువులు అన్నీ సక్రమంగా అందిస్తున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంట శాలలు పరిశీలించి పలు సూచనలు చేశారు. చాలా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూరగాయలు, నిత్యావసర సరుకులు నాణ్యతపై పరిశీలించి పలు సూచనలు చేశారు. మెనూలో ఎలాంటి రాజీ లేకుండా ఆహార పదార్థాలు అందించాలన్నారు. టెండర్ దారులు ద్వారా , గిరిజన సహకార సంస్థ ద్వారా అందించే సరుకులు పూర్తి నాణ్యతతో ఉన్నాయో లేదో సరిచూసుకుని తీసుకోవాలని ఆదేశించారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలు ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులకు అందిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ప్రయివేట్ పర్చేజ్ వస్తువులు కూడా నిబంధల మేరకే కొనుగోలు చేయాల్సింద న్నారు. విద్యార్థులకు అందించే గుడ్లు, మాంసం ఎలా అందిస్తున్నారు. అని వాటి నాణ్యతలో గానీ పరిమాణంలో గానీ రాజీలేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా వడ్డించి వారితో కలసి భోజనాలు చేశారు.

**విద్యార్థుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి**

ఆదివాసీ విద్యార్థుల ఆరోగ్యంపై అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి సూచించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు ఆరోగ్య పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు. ఆయా యాజమాన్యాలతో మాట్లాడుతూ విద్యార్థుల చిన్నపాటి అనారోగ్యాన్ని కూడా అశ్రద్ధ చేయొద్దన్నారు. ఇప్పటి వరకూ ఎంతమంది అనారోగ్యం పాలయ్యారు అనే విషయాలపై చర్చించి పలు సూచనలు చేశారు. క్రమం తప్పకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్య సిబ్బందిచే వైద్య పరీక్షలు నిర్వహించాలని సదరు నివేదిక ఆదారంగా విద్యార్థులకు వైద్యసేవలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గత విద్యా సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించాలని అధ్యాపకులకు సూచించారు. ఇప్పటి వరకు పూర్తయిన సిలబస్ పై వివరాలు అడిగి విద్యార్థులతో కాసేపు సిలబస్ పై పలు ప్రశ్నలు వేసి మరింతమంచిగా రాణించాలని కోరారు. చదువుతో పాటూ క్రీడల్లో కూడా రాణించేలా ఉండాలన్నారు. విద్యార్థులకు అన్ని రంగాల్లో రాణించేలా ప్రతీ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని సూచించారు. గిరిజన ప్రాంత విద్యాలయాల్లో నెలకొన్న మౌళిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. గత మూడు రోజులుగా పోలవరం , పాడేరు, విశాఖ జిల్లాలోని గిరిజన సంక్షేమ, అభివృద్ధి పై ఆకస్మిక పర్యవేక్షణలు చేశారు.ఆయా చోట్ల యంత్రాంగం అమలు చేస్తున్న ప్రభుత్వ విధానాలపై సమగ్రంగా చర్చించారు. ఆయా గ్రామాల్లో గిరిజనులు, విద్యార్థులతో స్వయంగా మాట్లాడిన ఆమె పలు సమస్యలను గుర్తించారు. ఆయా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పట్టభద్రుల శాసన మండలి సభ్యులు ఎమ్మెల్సీ పి. రాజశేఖరం, ఏపీఐఐసీ గొల్లపూడి పెద్దిరాజు రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ సభ్యులు షేక్ సుభానీ, డి టి డబ్ల్యూ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## డీఎస్సీ అక్రమాలకు మంత్రి బాధ్యత వహించి రాజీనామా చేయాలి... మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి



**ఉయ్యాలవాడ ఆగస్టు 6 నంది పత్రిక** ఇటీవల జరిగిన ఉపాధ్యాయ నియామకాల్లో జరిగిన అవినీతి అక్రమాలకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి డిమాండ్ చేశారు . వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారము ఉయ్యాలవాడ మండల కేంద్రంలో డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి కార్యకర్తలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు ఉపాధ్యాయ నియామకాల్లో జరిగిన అవినీతి అక్రమాలకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు మొదలయ్యాయి. దీక్షాస్థలికి వచ్చిన మాజీ శాసనసభ్యులు రిలే దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలిపి అనంతరం దీక్ష చేపట్టిన కార్యకర్తలకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేసి కష్టపడి చదివిన వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా డబ్బులు ఇచ్చిన వారికి ఉద్యోగాలను అమ్మివేసారని నిజాలు బయటపడినప్పటికీ ముఖ్యమంత్రి గానీ మంత్రి నారా లోకేష్ గాని దీనిపై స్పందించకపోవడం వారి నైతికతకు నిదర్శనం అన్నారు. ఉపాధ్యాయ నియామకాల్లో జరిగిన అవినీతికి నైతిక బాధ్యతగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని సిబిఐ ఎంక్వయిరీ జరపాలని డిమాండ్ చేశారు అలాగే రెండేళ్ల ఫీజు రియంబర్స్మెంట్ నిరుద్యోగ భృతి బకాయిలు విడుదల చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి. సింగం వెంకటేశ్వర్ రెడ్డి, ఉయ్యాలవాడ వైకాపా మండల అధ్యక్షులు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి ఉపాధ్యక్షులు గజ్జల కృష్ణారెడ్డి మండల నాయకులు సోమశేఖర్ రెడ్డి కాసాని రవీంద్రనాథ్ రెడ్డి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మైనారిటీ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం





## సాంకేతిక పరిజ్ఞానంపై ఉచిత శిక్షణ

## మైనారిటీ,న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్

## ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణను పరిశీలించిన మంత్రి

**అమరావతి, ఆగస్టు06. నంది పత్రిక:**మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పన,ఉన్నత విద్య కు తోడ్పాటు అందిస్తూ ప్రోత్సాహం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మైనారిటీ,న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్,కంప్యూటర్ అవగాహన శిక్షణ కార్యక్రమంలో మూడవ రోజు కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో చైర్మన్ ఫారూఖ్ షబ్లీ పర్యవేక్షణలో కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది 60 మందికి అమరావతి లోని సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడిఎం) ప్రధాన కార్యాలయంలో శిక్షణ జరుగుతోంది.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ శిక్షణ పొందుతున్న వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఉర్దూ అకాడమీ 1975లో విద్యా శాఖకు అనుబంధంగా ఏర్పాటైందన్నారు.1993 లో మైనారిటీల సంక్షేమ శాఖ ఏర్పాటు అయ్యాక ఉర్దూ అకాడమీని, మైనారిటీ సంక్షేమశాఖ క్రిందికి చేర్చడం జరిగింది అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తాను గతంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నపుడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఉర్దూ అకాడమీ క్రింద కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. ప్రస్తుతం అత్యంత సాంకేతిక పరిజ్ఞాన సామర్థ్యం కలిగిన కంప్యూటర్లను కొనుగోలు చేసి రాష్ట్రంలోని 36 కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్లకు సరఫరా చేస్తున్నట్లు మంత్రి ఫరూక్ తెలిపారు. మైనారిటీల విద్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత తో కూడిన కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. మైనారిటీ యువతను సాంకేతికంగా బలోపేతం చేయడానికి ఉర్దూ అకాడమీ చేపడుతున్న ఈ తరహా వినూత్న కార్యక్రమాలు అభినందనీయమని చైర్మన్ ఫారూఖ్ షబ్లీని మంత్రి ఫరూక్ అభినందించారు.

అధ్యాపకులు ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని విద్యార్థులకు అందించి, వారిని ఆధునిక సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేయాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నిజాముద్దీన్,టర్నిన్ లెర్నింగ్ సొల్యూషన్స్ సీఈఓ శ్రీకాంత్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ కు చెందిన ప్రముఖులు,ట్రైనర్ యశ్వంత్ పాల్గొన్నారు. ప్రత్యేక అతిథి గా అధ్యాపకుడు మణి దీప్ హాజరై ఉర్దూ అకాడమీ సిబ్బందికి వివిధ అంశాలపై శిక్షణలో ఏఐ, కంప్యూటర్ అవగాహను విశదీకరించారు. భవిష్యత్ సాంకేతిక ప్రపంచంలో కృత్రిమ మేధస్సు పాత్ర, విద్యా రంగంలో ఏఐ వినియోగం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అధ్యాపకులు తమ నైపుణ్యాలను ఎలా అభివృద్ధి చేసుకోవాలో వివరించారు. నాలెడ్జ్ టెక్నాలజీస్ ఎండి ఆనందరావు, నైపుణ్యాభివృద్ధి, విద్య, కెరీర్ పై శిక్షణ ఇచ్చారు.

## 15 వరకు పంట బీమాకు అవకాశం..

**చాగలమర్రి ఆగస్టు 6 నంది పత్రిక** పంట బీమా ప్రీమియం చెల్లించేందుకు ఆగస్టు 15 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని రైతులందరూ వినియోగించుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం గురువారం తెలియజేశారు. చాగలమర్రి మల్లె వేముల, మద్దూరు పెద్ద భోజనం గ్రామాలలో శాస్త్రవేత్తలు బృందం పర్యటించారు. ఎల్ నినో ప్రభావం వలన నీటి వినియోగం ఎక్కువగా ఉండే పంటల కు ప్రత్యాన్మయంగా తక్కువ నీటితో పండే పంటలను రైతులు వేసుకోవాలని సూచించారు. శాస్త్రవేత్తల బృందంలో వ్యవసాయ శాఖ అధికారి రంగ నేతాజీ, వ్యవసాయ విస్తరణ అధికారి మంజుల, వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.




# ఆంధ్రప్రదేశ్ లో కరువు పరిస్థితి పై భారత పార్లమెంట్ లో గళమెత్తిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**ఢిల్లీ . ఆగస్ట్ 06 . (నంది పత్రిక ):**భారత పార్లమెంట్ జీరో అవర్ లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి ఆంధ్రప్రదేశ్లో కరువు పరిస్థితిపై గళమెత్తారు.లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ లోక్ సభ స్పీకర్ నుద్దేసించి ఈ రోజు నేను లోక్ సభ ముందు ఒక అత్యంత ముఖ్యమైన విషయాన్ని ప్రస్తావించడానికి నిలబడ్డాను.తీవ్రమైన ఎల్ నినో పరిస్థితుల ఫలితంగా, నా రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో తీవ్ర కరువు నెలకొందనీ. జూన్లో 25 శాతం వర్షపాతం లోటు నమోదవ్వగా, జూలైలో ఇప్పటివరకు ఈ లోటు 40 శాతం దాటిందని. ప్రస్తుత అంచనాల ప్రకారం, ఈ రుతుపవనాల వర్షకాలం సుమారు 27 శాతం మొత్తం లోటుతో ముగిసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల అనేక జిల్లాల్లో విస్తృతమైన, తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, భారతదేశానికి వరి ధాన్యాగారంగా కూడా ఉన్న నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఖరీఫ్ పంటల చక్రంపై ఇది తీవ్ర ప్రభావం చూపిందన్నారు. మా రాష్ట్ర ప్రభుత్వం మా రైతులకు మద్దతు ఇవ్వడానికి చేయగలిగినంత ఉత్తమంగా కృషి చేస్తోందని. తీవ్ర కరువును ఎదుర్కొనే అవకాశం ఉన్న 105కు పైగా మండలాలను,, మోస్తరు కరువును ఎదుర్కొనే అవకాశం ఉన్న మరో 208 మండలాలను మేము గుర్తించామన్నారు. విపత్తులకు ముందు ముందస్తు ప్రణాళిక, సమన్వయ ప్రతిస్పందన, సకాలంలో ప్రజలను అప్రమత్తం చేయడం ద్వారా ప్రాణాలను, జీవనోపాధులను కాపాడాలని ఎల్లప్పుడూ విశ్వసించే మా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని మా ఉమ్మడి ప్రభుత్వం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి (ౠణ=ఖీ) కింద సుమారు రూ. 479.01 కోట్లు విడుదల చేయగా, దీర్ఘకాలిక విపత్తు నివారణ ప్రాజెక్టుల కోసం రూ. 521.17 కోట్లు కేటాయించిందన్నారు. ఇతర రాష్ట్రాలు కరువుతో పోరాడుతున్నప్పుడు, మా ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత మాకు కరువును తగ్గించడంలో సహాయపడిందని. ఆయన తన దీర్ఘకాలిక దార్శనికతతో రాయలసీమ ప్రాంతాన్ని రత్నాల సీమగా మార్చిన నాయకుడనీ, వైఎస్సార్సీపీ పాలనలో 2019 నుండి 2024 మధ్య నా రాష్ట్రంలోని అన్ని కీలక నీటిపారుదల ప్రాజెక్టులు, డ్యామ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయనీ. దీనివల్ల మా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, 2029 నాటికి రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చి, స్వర్ణాంధ్రను నిర్మించాలన్న మన దార్శనికతను సాకారం చేసేందుకు, 36 ప్రాజెక్టుల పనులను ప్రాధాన్యతా ప్రాతిపదికన పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 35,000 కోట్లు ఖర్చు చేయనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం చేయగలిగినంత ఉత్తమంగా చేస్తోందని. మీ ద్వారా భారత ప్రభుత్వంకు నా విజ్ఞప్తి ఏమంటే.కరువు పరిస్థితిని ఎదుర్కోవడానికి పూర్తి మద్దతు ఇవ్వాలని మేము అభ్యర్థిస్తున్నాము. భూగర్భ జలాల పునరుజ్జీవనం, కరువును తట్టుకునే పంటలకు సాంకేతిక మద్దతు, 'ప్రతి బొట్టుకు ఎక్కువ పంట' కార్యక్రమాన్ని విస్తరించడం, వర్షపు నీటి సేకరణ కేంద్రాల నిర్మాణం కోసం మనం కలిసి దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించుకోవాలనీ, వ్యవసాయ రంగంలోని ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానాలలో మా రైతులకు శిక్షణ ఇవ్వాలని కూడా మేము కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాము అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో అవసరమైన అన్ని సహాయాన్ని అందించి భారత ప్రభుత్వం మాకు ఎల్లప్పుడూ అండగా నిలిచిందనీ. ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల ప్రతికూల ప్రభావాన్ని నివారించడానికి మా రాష్ట్ర ప్రభుత్వానికి, మా రైతులకు మరోసారి మద్దతు ఇవ్వాలని మేము మిమ్మల్ని కోరుతున్నామనీ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో తన వాణి వినిపించారు.



## కలెక్టర్ భవేష్ మిశ్ర ను కలిసి సన్మానించిన టీజేఏ జిల్లా నూతన కమిటీసభ్యులు



టీజేఏ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ను కలవడం జరిగిందనీ టీజేఏ నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఆరుగుల పోశెట్టి తెలియజేసినారు. మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో టీజేఏ ఏర్పడిన శుభ సందర్భంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కలెక్టర్ ను కలవడం జరిగిందని ఈ శుభ సందర్భంలో కలెక్టర్ భవిష్ మిశ్రా ను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి పూల బొక్కెను అందజేసి నూతన కమిటీ సభ్యుల లెటర్ అందచేయడం జరిగింది.అలాగే (డిపిఆర్ఓ) జిల్లా పబ్లిక్ రిలేషన్ అధికారి విష్ణు వర్ధన్ కలసి కమిటీ సభ్యుల లెటర్ అందచేశామన్నారు. ప్రధాన కార్యదర్శి మహారాజు గంగారం, ఉపాధ్యక్షులు ఏనుగందుల సతీష్, కార్యదర్శి సిహెచ్ నర్సయ్య ,మీడియా ప్రచార కమిటీ కన్వీనర్ అంకం శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ను విజయవంతం చేద్దాం

**న్యాయవాది పంద్రం శంకర్**



ఈరోజు ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పట్నాపూర్ మెడిగూడ రెండ్లపల్లె కొత్తపల్లె గ్రామాల ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఆగస్టు 9 తేదీన బోథ్ మండల కేంద్రం లోని కొమురం భీమ్ విగ్రహం వద్ద జరుపుకునే ప్రపంచ ఆదివాసీ దినోత్సవన్ని ప్రతి ఆదివాసీ ఘనంగా జారుకుందాం మన గొప్ప సాంస్కృతిక సంప్రదాయాలు ఐక్యమాత్యం తో సాంప్రదాయ వేసాధారణ తో డోలు వాయిద్యాలు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవన్ని ఘనంగా నిర్వహిద్దాం అని పిలునిచ్చారు ఈకార్యక్రమంలో సర్మేడీలు ఆడేం భీంరావ్ మాడవి గంగారాం కరత్వాడ సర్పంచ్ దుర్వ విశ్వశ్వర్ రావు పట్నాపూర్ మాజీ సర్పంచ్ తొడసం గోపాల్ నక్కల్ వాడ ఉపసర్పంచ్ నాగోరావ్ ఆయా గ్రామాల పటేల్లు దేవరీలు ప్రజలు యువకులు పాల్గొన్నారు

## రూ.3.50 కోట్ల గంజాయి కాల్చివేత

ఖమ్మం జిల్లా కొత్తగూడెం జిల్లాలోని నాలుగు ఎక్సైజ్ సేష్టన్లలో పట్టుబడిన రూ. 3.50 కోట్ల విలువ చేసే 696.1 కేజీల గంజాయిని ఖమ్మం డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి అదేశాల మేరకు గురువారం కాల్చివేశారు. కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ఎక్సైజ్ స్టేషన్‌లో 316.07 పేజీల గంజాయిని, భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లోని 329.51 కేజీల గంజాయిని, పాల్వంచ ఎక్సైజ్‌స్టేషన్‌లో 43.62 కేజీల గంజాయిని, మణుగూర్ ఎక్సైజ్ స్టేషన్ లోని 6.9 కేజీల గంజాయిని ప్రభుత్వ అమోదం పొందిన ఏ డబ్ల్యూఎస్ కన్సెటెనింగ్ గొపాల్‌పేట్ తల్లెడ మండలంలోని గంజాయి కాల్చివేత పరిశ్రమ లో కల్చివేశారు. నాలుగు ఎక్సైజ్ స్టేషన్లలోని 32 కేసుల్లో పట్టుబడిన గంజాయిని దహనం చేయాలని ఖమ్మం డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి ఇచ్చిన అదేశాల మేరకు ఈఎస్ శ్రీనివాసరెడ్డి సీఐలు ఇతర సిబ్బంది కలిసి గంజాయిని కాల్చివేశారు.



# మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు





మండల కేంద్రమైన తానూర్ లో ఫంక్షన్ హాల్ లో గురువారం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ కార్య కర్తలు కేక్ కట్ చేసి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ప్రజాసేవలో చేసిన సేవలను కొనియాడుతూ, ఆయురారోగ్యాలతో దీర్ఘ యూష్షు కలగాలని ఆకాంక్షించారు. రాబోయే ఎన్నిక ల్లో విఠల్‌రెడ్డికీ ప్రజలందరూ అండగా నిలిచి, అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నారాయణరావు పటేల్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న, మాజీ జెడ్పిటిసి ఉత్తం భలేరావు, మాజీ ఆత్మ చైర్మన్ పోత రెడ్డి, తానూర్ సర్పంచ్ జాదవ్ సుగంధ మాధవ్ రావు పాటిల్ , మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ గని, మాజీ ఎంపీటీసీ పోశెట్టి, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ సాయినాథ్ పాటిల్, ధర్మేందర్ ,భీమ్ పవార్, సుభాష్, యోగేష్, గైక్వాడ్ సాయినాథ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లి పాలే-బిడ్డకు ఆరోగ్య రక్ష

మండల కేంద్రంలోని 5వ అంగన్వాడి కేంద్రంలో గురువారం తల్లిపాల వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామసర్పంచ్ సుగంధ హాజరై అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్వైజర్ నికిత మాట్లాడుతూ అమ్మపాలు అమృతంతో సమానమాని అన్నారు. తల్లిపాలు వార్షికోత్సవం సందర్భంగా 5వ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి, గర్భిణీలు, బాలింతలకు, వివరించారు.బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే భవిష్యత్తులో ఎలాంటిజబ్బులు రాకుండ నివారించవచ్చని సూచించారు.తల్లిపాలు బిడ్డతో పాటు తల్లి ఆరోగ్యానికి మేలు చేస్తాయని స్పష్టం చేశారు. రొమ్ము క్యాన్సర్, వంటి వ్యాధులను అరికట్ట వచ్చున్నారు. పుట్టినప్పటి నుంచి కనీసం ఆరు నెలలు పాటు బిడ్డకు తల్లిపాలే అందించా లన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్లు, అనిత ,సావిత్ర, సరస్వతి ,మనిషా ,వందన, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది, పిల్లలు, పిల్లల తల్లులు, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు



# వంగల ఫౌండేషన్ చేయూతతో ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.10 వేల ప్రోత్సాహకం

విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు వంగల ఫౌండేషన్ ముందుకు వచ్చి పదో తరగతిలో 500 మార్కులకు పైగా సాధించిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక ప్రోత్సాహ కాన్ని అందజేసింది. ఈ కార్యక్రమం పాల్వంచలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కేటీపీఎస్)లో పాఠశాల కమిటీ అధ్యక్షుడు సంగమేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాల్వంచ ప్రాంతంలోని ప్రతిభావం తులైన విద్యార్థులకు వంగల ఫౌండేషన్ అందిస్తున్న సహాయం అభినందనీయమని, ఇలాంటి ప్రోత్సాహం విద్యార్థుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంపొంది స్తుందని అన్నారు. వంగల ఫౌండేషన్ ప్రతినిధి జలీల్ మాట్లాడుతూ, స్పాంజ్ ఐరన్ సంస్థలో తొలి సీఎంగా వంగల సత్యనారాయణ సేవలందించారని, ఎల్పీజీ గ్యాస్ గోదాం ఏర్పాటులో కూడా ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగేందుకు ఇలాంటి ప్రోత్సాహకాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్న శ్రీమతి మీనా వంగల కుటుంబ సభ్యులు, వారి కుమార్తె చిత్ర సూదు, అల్లుడు అనిల్ సూదు ఆధ్వర్యంలో వంగల ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ఈ సహాయం అందిస్తున్నట్లు వివరించారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 500 మార్కులకు పైగా సాధించిన గుగులోతు ధరణి, దాసి హేమంత్, ఇరుకు స్నేహిత, చర్లకు చెందిన శరత్‌లకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ఒక్కొక్కరికి రూ.10 వేల విలువైన చెక్కులను జలీల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, మహాలక్ష్మి, శంకర్, శ్రీలత, శిరీష, సమ్మయ్య, రమేష్, బాబురావు తదితరులు పాల్గొని వంగల ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం



తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫె సర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన జయంతి కార్య క్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి జిల్లాకలెక్టర్ ప్రొఫెసర్ జయ శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం అంకితభావంతో చేసిన కృషి రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఆయన చూపిన మార్గం, ఆయన ఆలోచనలు భావితరాలకు స్ఫూర్తిదాయ కమని అన్నారు . సమాజ అభ్యున్నతి, ప్రజా సంక్షే మం కోసం ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ప్రజాసేవలో ఉన్న అధికారులు, ఉద్యోగులు మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగులు తది తరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళు లర్పించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com